www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 47  గురువారం, జూలై 02, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

## - ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలి

- శాఖల వారీగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి
- అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



**హైదరాబాద్,జూలై 01 :** ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలని అన్నా రు. హెచ్ఎండిఎ,టిజిఐఐసి, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖల కు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని మిగతా2లో...





# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకెళ్లాలి
- కేంద్రీయ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పిలుపు

**అనంతపురం,జూలై 01 :** ఏఐ, డేటా సైన్స్ వంటి సాంకేతికతలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి ప్రసంగించారు. ఎన్నో కలలతో వర్సిటీలోకి విద్యార్థులు అడుగు పెడతారు. భవిష్యత్తు కోసం నూతనోత్సాహంతో విద్యార్థులు తయారవుతారు. వర్సిటీలో కష్టపడినట్లే భవిష్యత్తులోనూ ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. సమాజంలో మీవంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మిగతా2లో...



# ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

### అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు

**హైదరాబాద్,జూలై 01 :** రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షాసమావేశాన్ని మిగతా2లో...

## అనలాగ్, మెగా సంస్థల సంయుక్త

# భాగస్వామ్యం

- ట్రాఫిక్ తదితర సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత
- సిఎం రేవంత్‌తో భేటీ అయినా మేఘా కృష్ణారెడ్డి
- అన్‌లాగ్ సిఇవో అలెక్స్ కిప్‌మాన్



**హైదరాబాద్,జూలై 01 :** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్టక్చర్ సంస్థ ఎండీ పి. కృష్ణారెడ్డి ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్ రెడ్డి పాల్గొన్నారు.అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త మిగతా2లో...

# రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

## - తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,జూలై 01 :** రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ మిగతా2లో...

# చర్చకు సిద్ధమే...

## - దమ్ముంటే తేదీ, స్థలం, సమయం చెప్పు

సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రతిసవాల్

ప్రభుత్వ వైఫల్యాలు నిరూపించకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా

అబద్ధాలు ఆపి ?ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు





**హైదరాబాద్,జూలై 01 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యాలు, రైతన్నల దుస్థితి, వ్యవసాయ సంక్షోభం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వంటి ఏ అంశంపైనైనా ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. దమ్ముంటే తేదీ, స్థలం, సమయం చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన ప్రతిసవాల్ విసిరారు. వరంగల్, హైదరాబాద్‌లో అసెంబ్లీ, బోధి పెవిలియన్, ప్రెస్‌క్లబ్, అశోక్‌నగర్ చౌరస్తా ఎక్కడికైనా తానే స్వయంగా వస్తానని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనపైనా, మిగతా2లో...

## రైతుల పేరుతో కొత్త డ్రామాలకు

# తెరతీసారు

- అన్నదాతల అసలు సమస్యలపై పట్టింపేది
- వైఫల్యాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్



2లో

# ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

- నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి
- డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర



**హైదరాబాద్,జూలై 01 :** డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం ద్వారా ప్రతి రోజూ వేల ప్రాణాలను డాక్టర్లు కాపాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య మిగతా2లో...

# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ



2లో

గురువారం,
జూలై 02, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యంలో భవిష్యత్తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ఆలోచనలను సమావేశంలో వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై వారు సమావేశంలో వివరించారు.

గరంలో అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్స్ వినియోగం వల్ల ప్రయోజనాలను తెలిపారు. సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఎలా తోడ్పుతుందన్న అంశాలను వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, నీటి లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను సమావేశంలో సమావేశంలో వివరించారు. వేగంగా పెరుగుతున్న పట్టణాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ప్రభుత్వాల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందిం చడం, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, అలాగే డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికకు ఎలా దోహదపడతాయో ఇరు సంస్థలు వివరించాయి. సందర్భంగా ముఖ్యమంత్రి ఇటు సంస్థలకు పలు సూచనలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిం చేలా ఎఐ కి అనుసంధానించాలని సీఎం సూచించా రు. మావేశం అనంతరం ముఖ్యమంత్రి గారి సమక్షం లో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్త భాగస్వామ్యంతో అవగాహన ఒప్పందం కుదిరింది. పరస్పరం సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది.

# చర్చకు సిద్ధమే...

(మొదటి పేజీ తరువాయి)

రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గణాంకాలతో సహా నిరూపించడంలో తాను విఫలమైతే అక్కడికక్కడే రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ దివాలా తీసిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబం, మంత్రులు, కాంగ్రెస్ నేతల దోపిడీ వల్లే తెలంగాణ దివాలా తీస్తున్నదని విమర్శించారు. ఢిల్లీకి పోతే ఇజ్జత్ లేదంటున్న రేవంత్ రెడ్డి, 72 సార్లు ఎందుకు వెళ్లారో చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి రేవంత్ రెడ్డి నిత్యం అబద్ధాలు చెప్తున్నారని అన్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2023 వరకు తెలంగాణ అప్పు రూ. 3.50 లక్ష?ల కోట్లని పార్లమెంటులో కేంద్రం చెప్పిందన్నారు. ఇందులో ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన అప్పు రూ. 72 వేల కోట్లు, కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన అప్పు రూ. 2.78 లక్షల కోట్లని వివరించారు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి రూ. 8.11 లక్షల కోట్లు అప్పు చేశారంటూ నిత్యం అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అప్పులే కాకుండా రాష్ట్ర ఆదాయంతో పాటు అప్పులకు కడుతున్న వడ్డీ లెక్కలపైనా సీఎం తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. సీఎం చెప్పింది నమ్మాలా?, కాగ్ చెప్పింది నమ్మాలా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికే రూ. 1.13 లక్ష?ల కోట్లు ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. రైతు బంధు ఇవ్వకుండా, సంపూర్ణ రుణమాఫీ చేయకుండా, కౌలు రైతులకు, రైతు కూలీలకు చెప్పిన ఆర్థిక సహాయం చేయలేదన్నారు. రైతాంగానికి బాకీ పడ్డ రూ. 1.13 లక్ష?ల కోట్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. ఎకరానికీ రైతుభరోసా ఆశీర్వాద సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. రైతాంగానికి, విద్యార్థులకు, మహిళలకు, రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ రాహుల్ గాంధీకి మాత్రం రూ. వెయ్యి కోట్లు ఇస్తానంటూ రేవంత్‌రెడ్డి చెప్తున్నారని తెలిపారు. ఆ డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. డబ్బుల్లేవంటూనే రూ. 200 కోట్లతో సీఎం క్యాంపు కార్యాలయాన్ని నిర్మించుకున్నారని అన్నారు. యూరియా దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అబద్ధాలు మాట్లాడ్డం ఆపి ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టిపెట్టాలని హితవు పలికారు. రాష్ట్రం గురించి అడ్డగోలుగా మాట్లాడి ప్రజల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దని కోరారు. రానున్న రోజుల్లో బాహుబలి సినిమాలో భల్లాల దేవునికి పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. ఆయన నమ్మిన హిట్లర్‌కి ఎలాంటి ముగింపు కలిగిందో అలాంటి ముగింపునే ప్రజలు రేవంత్ రెడ్డి రాజకీయ జీవితానికి ఇస్తారని అన్నారు. ఆయన అభద్రతాభావంలో ఉన్నారని చెప్పారు. రూ. 15 లక్ష?లు ఇస్తానని మోడీ, రైతు భరోసా ఎకరాకు రూ. 15 వేలు ఇస్తానని రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు. కృష్ణా, గోదావరి జలాలను గురుదక్షిణ కింద చంద్రబాబుకు అప్పగించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. 280 ఎకరాల భూమిని కొల్లగొట్టేందుకు ప్రభుత్వం మెట్రో రైల్‌ను స్వాధీనం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, విప్ కెపి వివేకానంద, మాజీ ఎమ్మెల్యే ఏ జీవన్‌రెడ్డి, బీఆర్‌ఎస్వీ అధ్యక్ష?లు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షులు తుంగబాలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాకేశ్‌రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

# రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు

**హైదరాబాద్,జూలై 01 :** శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేస్తూ, అన్నదాతల అసలు సమస్యలను పక్కన పెట్టేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప వాటి వల్ల రైతులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లోని డొల్లతనాన్ని హరీష్ రావు ఆధారాలతో సహా ఎండగట్టారు. ఒకే సభలో ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతుల కోసం రూ. 1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ. 1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారని, అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదు కాబట్టే ఇద్దరూ ఇష్టం వచ్చినట్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.
2027 మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బ్జడెట్ కేటాయింపులే సుమారు రూ. 82 వేల కోట్లు అయితే, జూన్ 2026 నాటికే లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. బ్జడెట్‌లో లేని డబ్బును ఖర్చు చేశారా?

లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్తే రైతులు నమ్మరని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారని, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కేవలం స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను దారుణంగా మోసం చేయడం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు.
ఇదే ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని అడిగారు. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఫేక్ ప్రచారాలు చేసుకోవడం ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను ఎలా గాలికి వదిలేశారో, అన్నదాతను ఎలా మోసం చేశారో నిరూ పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. దీనిపై చర్చిం చేందుకు కేవలం అసెంబ్లీ మాత్రమే కాదు, ఏ వేదికపై నైనా తాము సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు.

# ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆరోగ్య వ్యవస్థకు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య సౌకర్యాలు, తగిన మానవ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లతో పాటు ఇతర పోస్టులను కూడా పెద్ద సంఖ్యలో భర్తీ చేశామని చెప్పారు. సుమారు 15 వేల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డెంటిస్టుల ఆకాంక్షను నెరవేర్చుతూ 48 డెంటల్ సర్జన్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో సుమారు 1,300 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. డాక్టర్ల దశాబ్దకాల ఆకాంక్ష అయిన ఉస్మానియా నయా



హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో నూతన హాస్టళ్ల నిర్మాణం పూర్తికావొచ్చిందని మంత్రి తెలిపారు. వైద్యులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బందికి మెరుగైన వర్క్ ఎన్విరాన్‌మెంట్ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలను 15 శాతం మేర పెంచామని మంత్రి గుర్తు చేశారు. అదె భవనాలు, పాత భవనాల్లో కొనసాగుతున్న మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనాలను అందుబాటులోకి తీసు కొస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ వైద్యుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు తమ సేవలను కొనసాగించాలని కోరుతూ, డా. డే సందర్భంగా మరోసారి రాష్ట్రంలోని వైద్యులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. బుధవారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. ఎఐ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్దిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బ్జడెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బ్జడెట్ కాదని.. వాస్తవికత ఆధారంగానే బ్జడెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల ప్రాత ముఖ్యమైంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని పేర్కొన్నారు. ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. వేల మంది విద్యార్థులున్నా.. తొలి బ్యాచ్‌కు ఒక గుర్తింపు ఉంటుందన్నారు. పతకాలు సాధించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కలల సాకారానికి ఇదో వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి దాయకమన్నారు.

# ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించిన నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన సమస్యలు, సవాళ్లను సిఎస్ కు వివరించారు. అలాగే జిల్లాలలో అమలు చేసిన వినూత్న విధానాలతో సానుకూల ఫలితాలు వచ్చాయని, వాటిని ఇతర జిల్లాల్లో కూడా అమలు చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్లతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోడల్ అధికారులను ఆదేశించారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ 99 రోజుల కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలను అందించారు. కార్యక్రమంలోని వివిధ అంశాల కింద ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఆయన వివరించారు. సమీక్షాసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, నోడల్ అధికారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అజెండా మారుస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని హార్డ్ వర్క్‌నే నమ్ముకోవాలని కవిత సూచించారు.

# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

**హైదరాబాద్,జూలై 01 :** తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జూలై 2వ తేదీన గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం జరిగే సమయంలో అధికారులందరూ తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సిఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే వివిధ అంశాలపై ఈ కేబినేట్‌లో చర్చించనున్నారు. ఇటీవలే కేంద్రం మూసీ ప్రక్షాళనకు ఆమోదం తెలిపింది. అలాగే మెట్రోకు కూడా పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించే అవకాశం ఉంది.

# బిజెపి ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా.. కాంగ్రెస్‌ను 'ఢీ' కొట్టలేదు



**హైదరాబాద్,జూలై 01 :** బిజెపి ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తమ పార్టీని 'ఢీ' కొట్టలేదని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ముక్త్ భారత్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో అన్నారు. బిజెపి నేతలు ఓట్ల దొంగలని, తమ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సీటునూ చోరీ చేశారని ఆయన మండిపడ్డారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మూడు రోజుల రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాఫ్ అయ్యిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో బిజెపికి అవకాశం లేదని, అవసరమూ లేదని అన్నారు. మూడు రోజుల పర్యటనలో ఏం చేశారని, కనీసం పరిస్థితుల మీద, కుల సమీకరణల మీద ఉద్యమం మీద అవగాహన ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఏఐసిసి అగ్ర నేత సోనియా గాంధీ వల్ల, వేల మంది ప్రాణ త్యాగం వల్ల రాష్ట్రం సాకారం అయ్యిందని ఆయన పునరుద్ఘాటించారు.

# అధ్వానంగా మారిన తండా నర్సింగాపూర్ రోడ్డు..

పట్టించుకోని అధికారులు









(లక్ష్మీదేవిపేట )ములుగు జిల్లా ప్రతినిధి జులై 01(పీపుల్స్ న్యూస్)
లక్ష్మీదేవిపేట గ్రామ పరిధిలోని తండా నర్సింగాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్డంతా బురదమయంగా మారి, భారీ గుంతల్లో నీరు నిలిచిపోయింది. ఈ రహదారిపై ప్రతిరోజూ విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వృద్ధులు రాకపోకలు సాగిస్తుండగా, వాహనదారులు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ వంటి వాహనాలు కూడా సకాలంలో చేరడం కష్టంగా మారిందని చెబుతున్నారు.రహదారి దుస్థితిపై పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# పెరుకపల్లిలో వ్యక్తిపై దాడి.. ముగ్గురిపై కేసు నమోదు

ములుగు (వెంకటాపూర్,) జూలై 01(పీపుల్స్ న్యూస్)
వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెరుకపల్లి గ్రామానికి చెందిన పోతన లేని బాలరాజుపై అదే గ్రామానికి చెందిన మాదం కుమారస్వామి, మాదం అశోక్, అలాగే ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మరో వ్యక్తి కలిసి దాడికి పాల్పడినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు.
గత సంవత్సరం నుంచి బాలరాజు కుటుంబానికి, మాదం అశోక్ కుటుంబ సభ్యులకు మధ్య వ్యక్తిగత విభేదాలు ఉన్న నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం.
బాధితుడు బాలరాజు భార్య పోతన వేణి రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటాపూర్ పోలీసులు మాదం కుమారస్వామి, మాదం అశోక్, అలాగే వారి స్నేహితుడైన ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# భక్తుల సౌకర్యాల కోసం ఆలయాల్లో మౌలిక వసతులు: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ : జూలై 01 (పీపుల్స్ న్యూస్)
భక్తుల సౌకర్యాల కోసం ఆలయాల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం చర్లపల్లి ఇ.సి. నగర్‌లోని పంచాయతన సమేత శ్రీ విజయ గణపతి దేవాలయంలో నూతనంగా నిర్మించిన వంటశాల, భోజనశాల, వసతి గృహాల గృహప్రవేశ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వంటశాల, భోజనశాల, వసతి గృహాల ఏర్పాటుతో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న దేవాలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రముఖులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ם

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి సీతక్క





ములుగు జిల్లా ప్రతినిధి జూలై 01( పీపుల్స్ న్యూస్)
ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్), బీఎల్ఏ ( బి ఎల్ ఎ)ల అవగాహన సదస్సుకు గౌరవ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ప్రతి బీఎల్ఏ తన పరిధిలోని బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాను నిరంతరం పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను నిశితంగా గమనించాలని అన్నారు.
గణన ఫారాలు, దరఖాస్తుల నింపే విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు కూడా సరైన సమాచారం అందిస్తూ సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు డివిజన్ల అభివృద్ధిపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక దృష్టి

-- నిధుల కోసం జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే . ...



బాలానగర్ జలై 02 (పీపుల్స్ న్యూస్)
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరోసారి అధికార యంత్రాంగం దృష్టికి నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్లారు. అభివృద్ధి పనులు నిధుల కొరతతో నిలిచిపోకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు బుధవారం మల్కాజ్గిరి జోనల్ కమిషనర్‌ను కలిసి నాలుగు కీలక డివిజన్లకు తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. నియోజకవర్గంలోని బోయినపల్లి, ఫతేనగర్, ప్రకాష్ నగర్ డివిజన్లు నగర అభివృద్ధిలో కీలకమైన ప్రాంతాలైనా, గత రెండున్నర సంవత్సరాలుగా తగిన నిధులు అందక అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని ఎమ్మెల్యే వివరించారు. దీంతో రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి పలు కీలక సమస్యలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. భారీ వర్షాల సమయంలో డ్రైనేజీలు పొంగిపొర్లడం, కాలనీల్లో నీరు నిల్వ ఉండడం, రోడ్లు దెబ్బతినడం, ప్రజల రాకపోకలకు అంతరాయం కలగడం వంటి సమస్యలను నివారించాలంటే వెంటనే నిధులు విడుదల చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు."అభివృద్ధి నిధులు రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాల మేరకు కేటాయించాలి. ప్రజలు మౌలిక సదుపాయాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండకూడదు. నాలుగు డివిజన్లలో నిలిచిపోయిన పనులను అత్యవసరంగా పూర్తి చేయడం ఇప్పుడు అత్యంత అవసరం" అని ఎమ్మెల్యే స్పష్టం చేసినట్లు సమాచారం. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను, స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకు అవసరమైన ప్రతి చర్యను తీసుకుంటామని ఆయన తెలిపారు.
జోనల్ కమిషనర్ కూడా ఎమ్మెల్యే వినతిని సానుకూలంగా స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి నిధుల అంశాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.
ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, ఇర్ఫాన్, హరినాథ్, పోచయ్య తదితర నాయకులు పాల్గొని నాలుగు డివిజన్లలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల ఆశలు -- త్వరలోనే పరిష్కారమా? ఈ సమావేశం అనంతరం నాలుగు డివిజన్ల ప్రజలు అభివృద్ధి నిధులు త్వరగా మంజూరై, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తవుతాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకముందే మౌలిక వసతుల పనులు పూర్తవుతే ప్రజలకు పెద్ద ఎత్తున ఉపశమనం లభించే అవకాశం ఉంది.

# నూతన రేషన్ షాప్ ను ప్రారంభించిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి : జూలై 01 (పీపుల్స్ న్యూస్)
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, బోడుప్పల్ డివిజన్‌లోని ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీలో నూతన రేషన్ షాపును బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, స్థానిక మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కొత్త కిషోర్ గౌడ్‌తో కలిసి రేషన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన ప్రజా పంపిణీ వ్యవస్థను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ మాట్లాడుతూ ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రేషన్ షాపు ఏర్పాటు కావడం ఆనందదాయకమన్నారు. ఈ కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఈ రేషన్ షాపు ద్వారా ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక సీనియర్ నాయకులు, అధికారులు, రేషన్ షాప్ యాజమాన్యం, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల వెరిఫికేషన్‌పై కాంగ్రెస్ ఇంటింటి అవగాహన కార్యక్రమం

సర్ -2026 ప్రక్రియపై ప్రజలకు వివరాలు.. అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోకూడదని పిలుపు
-- కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్



బాలానగర్ జలై 02 (పీపుల్స్ న్యూస్)
భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ --2026 ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో చెరబండ రాజు నగర్, రాజు కాలనీ ప్రాంతాల్లో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు సర్-2026 ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే సర్ -2026 లక్ష్యమని వివరించారు. మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ నమోదులను తొలగించడంతో పాటు కొత్త ఓటర్ల నమోదుకు అవసరమైన ప్రక్రియను ప్రజలకు తెలియజేశారు. అలాగే కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6, చిరునామా మార్పు, ఇతర వివరాల సవరణ కోసం ఫారం-8 వినియోగించుకోవచ్చని సూచించారు. ఆధార్ కార్డు, పాత ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో వంటి పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎశీవతీ ఎవశ్రీజూశ్రీఅఅవ ాజూజూ లేదా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఇంటింటి వెరిఫికేషన్ ప్రక్రియ జూలై 31, 2026 వరకు కొనసాగుతుందని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ఆదేశాల మేరకు అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా సరిచూసుకుని అవసరమైతే వెంటనే సవరణలు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ జోన్ నూతన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా జె. రాఘవేందర్ రెడ్డి

హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,జూలై 01 (పీపుల్స్ న్యూస్):
హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గోల్కొండ జోన్ నూతన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా జె. రాఘవేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ పదవికి ముందు ఆయన తెలంగాణ గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా సేవలందించారు. గోల్కొండ జోన్ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో , సమాచారం కోసం నూతన డిసిపి ని మొబైల్ నంబర్: 8712661550 లో సంప్రదించవచ్చని కార్యాలయ వర్గాలు తెలిపాయి.



# డాక్టర్స్ డే సందర్భంగా హెచ్ఏఎల్ వైద్యులకు హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఘన సత్కారం

**-- ప్రాణాలను కాపాడే వైద్యుల సేవలు అమూల్యం**

**-- డాక్టర్ల అంకితభావానికి యూనియన్ నాయకుల అభినందనలు**



**బాలానగర్ జులై 02 (పీపుల్స్ న్యూస్)** డాక్టర్స్ డే సందర్భంగా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హెచ్ఏఎల్ మెడికల్ సెంటర్‌లో సేవలందిస్తున్న వైద్యులకు ఘనంగా సత్కారం నిర్వహించారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యుల సేవలను గుర్తిస్తూ యూనియన్ నాయకులు వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఏఎల్ మెడికల్ చీఫ్ డా. సుమంత్ చంద్ర, వైద్యులు డా. యమున వాణి, డా. నిఖిల్లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, వైద్య వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది మానవాళికి సేవ చేసే అత్యున్నత ధర్మమని పేర్కొన్నారు. అనారోగ్య సమయంలో రోగులకు ధైర్యాన్ని నింపుతూ, ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్న వైద్యుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని కొనియాడారు. ముఖ్యంగా హెచ్ఏఎల్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణలో మెడికల్ సెంటర్ వైద్యులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లోనూ, క్లిష్ట సమయాల్లోనూ తమ వ్యక్తిగత జీవితాలను పక్కనబెట్టి రోగుల ఆరోగ్యమే లక్ష్యంగా సేవలందిస్తున్న ప్రతి వైద్యుడికి సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. డాక్టర్ల అంకితభావం, మానవత్వం, సేవా తత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఒ కన్వీనర్ వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, కర్క నాగరాజు, జాయింట్ సెక్రటరీలు వడ్డే నాగార్జున, నాగరాజు తదితర యూనియన్ నాయకులు పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం చివరలో వైద్యుల సేవలను హృదయపూర్వకంగా కొనియాడుతూ "సమాజ ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ల పాత్ర ఎన్నటికీ మరువలేనిది. వారి సేవలకు హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఎల్లప్పుడూ గౌరవం తెలుపుతుంది" అని నాయకులు పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా అన్ని వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఆయురారోగ్యాలతో మరింత మంది ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ జలేందర్ రెడ్డి**

**డ్రగ్స్, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం**





**మేడిపల్లి : జూలై 01 (పీపుల్స్ న్యూస్)** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జలందర్ రెడ్డి అన్నారు. బుధవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఒమేగా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్ఓ) జలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ జలేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, స్టాకింగ్, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ, డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. "యూత్ ఫర్ ది నేషన్, నాట్ ఫర్ ఇంటోక్సికేషన్" అనే సందేశాన్ని విద్యార్థులకు అందిస్తూ, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాలపై మాట్లాడుతూ, గుర్తు తెలియని ఫోన్ కాల్స్, ఫేక్ లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణ, ఎస్ఐ రవి, ఒమేగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థినులు తమ సందేహాలను పోలీసు అధికారులను అడిగి నివృత్తి చేసుకోగా, అధికారులు వారికి పలు సూచనలు అందించారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి : రజిత పరమేశ్వర్ రెడ్డి

**- రూ.1.26 కోట్లతో భరత్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం**




**ఉప్పల్ : జూలై 01 (పీపుల్స్ న్యూస్)**
ఉప్పల్ డివిజన్‌ను అన్ని మౌలిక వసతులతో కూడిన ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం డివిజన్ పరిధిలోని భరత్ నగర్ బురుజు గల్లిలో రూ. 1.26 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రజిత పరమేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు జరిగేలా ప్రతి పనిని స్వయంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఆమె అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి కాలనీలో మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుడుగు నవీన్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మేకల రామ్ రెడ్డి, జిత్తు, మేకల మధుసూదన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, రాఘవేంద్ర, హనుమంత్, గుండాల అనిల్ రెడ్డి, మునుగొండ జగన్, సోమ్ బాలమణి, నక్క పార్వతమ్మ, బబ్బు రావు, మోత్కూరి శ్రీహిత్ బాబీ, కొత్త వంశీ, గొంది ప్రశాంత్ రెడ్డి, దీపక్ గౌడ్, నవీన్ గౌడ్, కార్తీక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేక్ పీఎస్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడులు

**గడువు ముగిసిన మందుల అక్రమ విక్రయం: ఇద్దరు నిందితుల అరెస్ట్**




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 01 (పీపుల్స్ న్యూస్) :**
అక్రమంగా గడువు ముగిసిన మందులను విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను లేక్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల ప్రకారం... నమ్మదగిన సమాచారం మేరకు కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్, ఖైరతాబాద్ జోన్ బృందం లేక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు వైద్య విక్రయశాలలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఖైరతాబాద్ ఎంఎస్ మక్తా పరిధిలోని "అల్ జమ్ జమ్ కెమిస్ట్ ఒ డ్రగ్గిస్ట్", "అల్ షిఫా మెడికల్ ఒ జనరల్ స్టోర్" లలో నిర్వహించిన ఈ తనిఖీల్లో అక్రమంగా గడువు ముగిసిన మందులను విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ రెండు వైద్య విక్రయశాలలను నిర్వహిస్తున్న మహ్మద్ అజహరుద్దీన్ (41), అతని వద్ద పనిచేస్తున్న సయ్యద్ సోహైల్ (20)లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. తనిఖీల సమయంలో ఈ దుకాణాల్లో భారీ ఎత్తున కాలం చెల్లిన మందులు లభ్యమయ్యాయి. నిందితులు మందుల ప్యాకెట్ల (స్ట్రిప్స్)పై ఉన్న తయారీ, గడువు ముగింపు వివరాలను కత్తిరించి లేదా తొలగించి, ఆ మందులను వినియోగదారులకు విక్రయిస్తూ అక్రమంగా లాభాలు గడిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీటితో పాటు మానవ ఆరోగ్యానికి హాని కలిగించే, కాలం చెల్లిన ప్రోటీన్ సప్లిమెంట్లు, ఎనర్జీ పౌడర్లు, జీర్ణక్రియ సంబంధిత మందులు, పోషకాహార... ఉత్పత్తులను విక్రయానికి సిద్ధంగా ఉంచినట్లు కనుగొన్నారు. ఈ దాడుల్లో సుమారు రూ. 88,277 విలువచేసే 3,187 గడువు ముగిసిన వివిధ రకాల మాత్రలు, సిరప్‌లు, ఇంజెక్షన్లు, ఆయింట్‌మెంట్లు, సప్లిమెంట్లతో పాటు రూ. 10,000 విలువైన ఒక మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ రూ. 98,277 గా నిర్ధారించారు. అరెస్ట్ చేసిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సామాగ్రిని తదుపరి చర్యల నిమిత్తం ఖైరతాబాద్ జోన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించారు. వినియోగదారులు ఎలాంటి మందులు కొనుగోలు చేసినా ముందుగా ప్యాకేజింగ్‌పై ఉన్న తయారీ, గడువు తేదీలను ఖచ్చితంగా పరిశీలించాలని అధికారులు సూచించారు. గడువు ముగిసిన, లేబుల్ స్పష్టంగా లేని లేదా ప్యాకేజింగ్ దెబ్బతిన్న మందులను కొనుగోలు చేయవద్దని, ఎక్కడైనా ఇలాంటి అక్రమ విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఖైరతాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్, సబ్-ఇన్‌స్పెక్టర్ జి. శ్రీకాంత్ , సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొని నిందితులను పట్టుకున్నారు.

# బాధితులకు సకాలంలో వైద్య సంరక్షణ అందించడంలో వైద్యులు చూపుతున్న నిబద్ధత అభినందనీయం



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 01 (పీపుల్స్ న్యూస్) :**
బాధితులకు సకాలంలో నాణ్యమైన వైద్య సంరక్షణ అందించడంలో వైద్యులు చూపుతున్న నిబద్ధతను హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఎంతగానో అభినందించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, కష్టాల్లో ఉన్న మహిళలు , పిల్లలకు అంకితభావంతో మానవీయ సేవలు అందిస్తున్న భరోసా కేంద్రం వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భరోసా కేంద్రానికి వచ్చే బాధితులకు సున్నితమైన , వృత్తిపరమైన వైద్య సేవలు అందించడంలో ఇక్కడి వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు త్వరగా కోలుకోవడానికి , వారికి న్యాయం చేకూరడానికి ఈ సేవలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి సత్కరించినందుకు వైద్యులు పోలీస్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. బాధితుల సేవలో తాము ఇదే రకమైన నిబద్ధతతో కొనసాగుతామని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యుల విశేష సేవలకు గుర్తింపుగా వారికి జ్ఞాపికలను అందజేయడంతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ, భరోసా కేంద్రం ఏసీపీ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



**సనత్ నగర్, జూలై 01 (పీపుల్స్ న్యూస్) :**
డాక్టర్స్ డే సందర్భంగా బల్కంపేటలోని శంకర్ నేతాలయం కంటి ఆసుపత్రి డైరెక్టర్ , మాజీ సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ రవీందర్ గౌడ్ ని సన్మానించి డాక్టర్ డే శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నర్సింగ్ రావు, ఆకుల మహేష్, కమల్ రాజ్, రమేష్, జెక్ కాలనీ ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం




**కుత్బుల్లాపూర్, జూలై 01 (పీపుల్స్ న్యూస్) :**
ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గాజులరామారం వారి ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ మచ్చందర్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ పరమేశ్వరి ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ చార్టెడ్ చైర్ పర్సన్ కె రమేష్ , లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గాజులరామారం సెక్రటరీ నాగేష్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలయ్య బస్తి అధ్యక్షులు నాగేష్ జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్, జూలై 01 (పీపుల్స్ న్యూస్) :** గాజులరామారం డివిజన్ బాలయ్య బస్తి అధ్యక్షులు నాగేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన కార్యాలయంలో తన జన్మదిన వేడుకలు సందర్భంగా పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రజా వీక్షణం తెలుగు దినపత్రిక చైర్మన్ ఒమేనేజింగ్ డైరెక్టర్ కే శ్రావణ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవలు చేస్తూ ముందుకు సాగాలన్నారు. భాషాగలం ముందు ముందు మంచి పదవులు సాధించాలన్నారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, చిన్న పాల్గొన్నారు.

# మెట్ట పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



**చిట్యాల, జూలై 1 :**
చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో బుధవారం హైదరాబాద్ మెట్ట పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్', 'మేరా గావ్ మేరా గౌరవ్' కార్యక్రమాల్లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో క్రిడా శాస్త్రవేత్తలు డాక్టర్ ఘోష్, డాక్టర్ రవికాంత్ మరియు మండల వ్యవసాయ అధికారి పి. గిరిబాబు పాల్గొని, రసాయనిక ఎరువుల విచ్చలవిడి వాడకం వల్ల భూసారం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు తగ్గించి పెంట, పచ్చిరొట్టె ఎరువులను వాడాలి అని తెలిపారు. పత్తి వంటి పంటలకు బదులుగా కంది, పెసర, మినుము వంటి పప్పుధాన్యాలతో పంట మార్పిడి చేయాలి సూచించారు. నేలలో డి ఎ పి భాస్వరం నిల్వలు పెరిగాయని, డిఏపి తగ్గించి 'ఫాస్ఫేట్ సాల్యుబిలైజింగ్ బ్యాక్టీరియా' వాడాలని సూచించారు. సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డిఏపిలను వాడడం లాభదాయకమన్నారు. ?ఈ కార్యక్రమంలో పెద్ద కాపర్తి సర్పంచ్ , సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటన్ వెంకటేశం, ఏ ఈ ఓ శిల్ప మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కళాజాత కార్యక్రమాలు:



**చిట్యాల, జూలై 1**
చిట్యాల మండల పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలలో బుధవారం కళాజాత కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. చిట్యాల ?మండలంలోని వట్టిమర్తి, చిట్యాల, నేరడ, మరియు ఉరుమడ్ల గ్రామ పంచాయతీలలో కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటపాటలు గ్రామీణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ పథకాలు, సామాజిక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కళాజాత ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు చిట్యాల ఇంచార్జ్ ఎంపీడీవో మనోహర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ?ఈ కార్యక్రమాలలో నల్గొండ జిల్లా కళాజాత అధ్యక్షురాలు వేముల పుష్ప, స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిఐటియు ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా:



**చిట్యాల జులై 1** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీ లకు అప్పజెప్ప వద్దని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ( సిఐటియు) చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై నగేష్ మాట్లాడారు. ఇన్సూరెన్సు కంపెనీలకు ఇచ్చిన జీవో 12 ను రద్దు చేసి, వెల్ఫేర్ బోర్డు ద్వారా నే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వమే అందించాలని కోరారు. కార్మికులకు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని , పెండింగ్ క్లైమ్స్ కి వెంటనే నిధులు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం చిట్యాల డిప్యూటీ తహశీల్దార్ విజయ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శి లు సుక్క నర్సింహా, వడ్డెపల్లి శంకర్, మండల నాయకులు చిర్రబోయిన గట్టయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు దోర్నాల సంజీవ, గూని రమేష్, ఇస్కిళ్ళ ఎల్లయ్య, జన్నాయకోడె సత్యనారాయణ, ఐతరాజు నర్సింహా, లడె రాములు, వడ్డెపల్లి నర్సింహా, దొడ్డి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీసు సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం











ట్రిములెఘెర్రీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు

**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 01 (పీపుల్స్ న్యూస్) :** ప్రతి పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని ట్రిములెఘెర్రీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు పేర్కొన్నారు. మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ సుమతి ఆదేశాల మేరకు, డీసీపీ ట్రాఫిక్-1, మల్కాజిగిరి రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో, పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బుధవారం ఆల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రిములెఘెర్రీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై పోలీసు సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ట్రాఫిక్ పోలీసుల విధులు అత్యంత శారీరక శ్రమతో కూడుకున్నవని, వాటిని సమర్థవంతంగా నిర్వహించాలంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, దృఢమైన శారీరక సామర్థ్యంతో ఉండాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు ఎండ, వర్షం వంటి విభిన్న వాతావరణ పరిస్థితుల్లో గంటల తరబడి రోడ్లపై విధులు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతను కాపాడే బాధ్యతలు నిర్వర్తిస్తున్నందున, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఈ వైద్య శిబిరంలో స్వచ్ఛందంగా సేవలందించిన వైద్యులను ఏసీపీ జి. శంకర్ రాజు ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీకర ఆసుపత్రికి చెందిన డాక్టర్ భవాని, ఎం. అంజి, నందిని, సౌజన్య; హీల్ టచ్ ఫిజియోథెరపీ, యాప్రాల్కు చెందిన డాక్టర్ ఎం.ఎస్. శ్రావణ్ కుమార్: రెటినోవా ఫౌండేషన్ (ప్లానెట్ ఆప్టిక్స్), ఈసీఐఎల్కు చెందిన కె. భరత్ కుమార్; అలాగే పద్మ సాయి డెంటల్ క్లినిక్, సాకేత్, దమ్మాయిగూడకు చెందిన డాక్టర్ దినేష్ , డాక్టర్ శ్రేయ ల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, ఫిజియోథెరపీ సలహాలు, నేత్ర పరీక్షలు, దంత పరీక్షలు , ఆరోగ్య అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది వీటిని వినియోగించుకొని ప్రయోజనం పొందారు. కార్యక్రమం ముగింపులో, పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలందించిన వైద్యులు , వైద్య బృందాలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

# రవాణా భద్రతా నిబంధనలలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దుకోవాలి









**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 01 (పీపుల్స్ న్యూస్) :** రవాణా భద్రతా నిబంధనలలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దుకోవాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పీఎస్ ఎస్.హెచ్ఓ సిహెచ్. రాజు అన్నారు. ట్రాఫిక్-××× డీసీపీ శ్రీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో సమగ్ర ట్రాఫిక్ భద్రతా తనిఖీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పీఎస్ ఎస్.హెచ్ఓ సిహెచ్. రాజు నేతృత్వంలో, ప్రత్యేకంగా నియమించబడిన సబ్-ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ల బృందం ఈ తనిఖీల్లో పాల్గొని . విద్యార్థుల రోజువారీ ప్రయాణాల్లో గరిష్ట భద్రతను నిర్ధారించడానికి, పాఠశాలల పరిసరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులను నియంత్రించడానికి ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ పోలీస్ బృందం స్కూల్ బస్సు డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులతో పాటు వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికేట్ , రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ , ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్లను పరిశీలించారు. పాఠశాలల్లో నిర్దేశిత పార్కింగ్ స్థలాల లభ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులు బస్సులు ఎక్కే, దిగే (బోర్డింగ్, డీ-బోర్డింగ్) పాయింట్లు పాఠశాల ఆవరణ లోపల ఉన్నాయా లేదా బయట ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు, వాటి పనితీరును సమీక్షించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే , ముగిసే సమయాల్లో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ జామ్ కాకుండా పాఠశాల సిబ్బంది నిర్వహిస్తున్న ట్రాఫిక్ నియంత్రణ విధులను పర్యవేక్షించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని పాఠశాల యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

గురువారం,
జూలై 02, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# సేవా స్ఫూర్తికి చిరునామా జేబీ రాజు -- ఘనంగా 87వ జన్మదిన వేడుకలు

## -- ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు జేబీ రాజు

**కుత్బుల్లాపూర్, జూలై 1 (పీపుల్స్ న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ పరిధిలోని రోడా మేస్త్రి నగర్‌లో ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు జేబీ రాజు 87వ జన్మదిన వేడుకలు అభిమానులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యాలయం మొత్తం పూలతో, జన్మదిన శుభాకాంక్షల బ్యానర్లతో అలంకరించబడగా, వేడుకలు పండుగ వాతావరణంలో సాగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సయ్యద్ జాంగిర్ హుస్సేన్ జేబీ రాజుతో కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జేబీ రాజు జీవితం సమాజ సేవకు అంకితమైనదని కొనియాడారు. దశాబ్దాలుగా దళితులు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన నిరంతరం పోరాడుతూ, సామాజిక న్యాయం సాధనలో విశేష పాత్ర పోషించారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో విద్య, ఉపాధి, సామాజిక సమానత్వం, రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించేందుకు జేబీ రాజు చేసిన కృషి అభినందనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా తపనతో ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని









ఆకాంక్షించారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

వేడుకల సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, జేబీ రాజు కేవలం ఒక నాయకుడే కాకుండా సామాజిక చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. యువత సమాజ సేవలో ముందుకు రావడానికి జేబీ రాజు జీవితం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అభిమానులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసిన అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమం ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు జేబీ రాజుతో జ్ఞాపక చిత్రాలు దిగుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

కార్యక్రమంలో సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్, బాలరాజ్, అబ్దుల్ రషీద్, కాజా, జబ్బర్, సోఫీ అమీ, మతీన్తో పాటు పలువురు సామాజిక కార్యకర్తలు, దళిత సేన నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని జేబీ రాజుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 87వ వసంతంలోకి అడుగుపెట్టిన జేబీ రాజు మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో జీవిస్తూ, సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

# ఆగష్టు 30న నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్ష.

**న్యూ ఢిల్లీ:** మెడికల్ విద్యార్థులకు 2026లో పీజీలో అడ్మిషన్ల కోసం నిర్వహించే నీట్ పీజీ ప్రవేశ పరీక్ష తేదీ వచ్చేసింది. ఆగష్టు 30న నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్ష జరగనుంది. ఇందుకోసం దరఖాస్తుల ప్రక్రియ జూలై 1 సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రారంభమైంది. దరఖాస్తులు సమర్పించేందుకు చివరి తేదీ జూలై 21, రాత్రి 11.55 గంటలు. ఈ పరీక్షను ఎన్‌బీఈఎంఎస్ (నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్) సంస్థ నిర్వహిస్తుంది. ఇటీవల నీట్ యూజీ పేపర్ లీక్ నేపథ్యంలో పీజీలో ప్రవేశం కోసం అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.కాపీయింగ్ జరగకుండా చాలా రూల్స్ అమలు చేయనుంది ఎన్‌బీఈఎంఎస్. టెస్ట్ సిటీ కేటాయింపు రూల్స్ మార్చేశారు. అంటే ముందుగా దరఖాస్తు చేసుకున్నంత మాత్రాన కోరుకున్న సిటీలో ప్రవేశపరీక్ష రాసే అవకాశం ఉండదు. ఫస్ట్ కమ్.. ఫస్ట్ సర్వ్డ్ బేసిస్ విధానం ఉండదు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు తప్పనిసరిగా మూడు రాష్ట్రాలను, అక్కడి సిటీలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. వాటిలోంచే పరీక్ష రాసే సిటీలను కేటాయిస్తారు. ఆధార్ అథెంటికేషన్, బయోమెట్రిక్ రూల్స్‌ను తప్పనిసరి చేయనున్నారు. దీనికోసం విద్యార్థులు పరీక్ష రాసే సమయానికి చేతికి,




వేళ్లకు హెన్నా, రంగులు వంటివి రాసుకుని ఉండకూడదు. ఇతరులతో అప్లికేషన్ వివరాలు పంచుకోకూడదు.అభ్యర్థులకు ఆగష్టు 11 నుంచి అడ్వాన్స్‌గా ఎగ్జామినేషన్ సిటీకి సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంటాయి. ఆగష్టు 30న ప్రవేశ పరీక్ష జరిగితే, సెప్టెంబర్ 30లోపు ఫలితాలు వెల్లడవుతాయి. దరఖాస్తు సందర్భంగా పరీక్షుక సంబంధించిన నియమ నిబంధనల్ని అభ్యర్థులు తప్పనసరిగా చదవాలని ఎన్‌బీఈఎంఎస్ సూచించింది. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురి సజీవదహనం

**దౌసా, జులై 1:** రాజస్థాన్‌లో ఈ తెల్లవారుజామున ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. దౌసా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు, నిలిపి ఉంచిన ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు ప్రయాణికులు సజీవదహనమయ్యారు.స్థానిక సమాచారం ప్రకారం.. బస్సు వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన ఉన్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు క్షణాల వ్యవధిలోనే బస్సులో భారీగా మంటలు వ్యాపించాయి. ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి.ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. 22 మంది ప్రయాణికులు



స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి అతివేగమే కారణమా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# హిందూ వివాహంలో రిజిస్ట్రేషన్ మాత్రమే సరిపోదు, ఆచారాలు అవసరం

అహ్మదాబాద్(గుజరాత్)జూలై, 1: హిందూ వివాహ వ్యవస్థ విశిష్టతపై గుజరాత్ హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. హిందూ సంప్రదాయాల ప్రకారం 'సప్తపది' (ఏడడుగులు) వంటి శాస్త్రోక్తమైన క్రతువులు, ఆచారాలు నిర్వహించకుండా కేవలం మ్యారేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందినంత మాత్రాన ఆ పెళ్లి చెల్లుబాటు కాదని హైకోర్టు స్పష్టం చేసింది. వివాహం అనేది కేవలం 'పాటలు, డ్యాన్స్‌లు, విందు వినోదాల' కోసం జరుపుకునే వేడుక కాదని కోర్టు వ్యాఖ్యానించింది.భౌగోళిక, సాంస్కృతిక వైవిధ్యాలు ఉన్నప్పటికీ, ఈ సంప్రదాయ వేడుకలు ఒక వ్యక్తి ఆధ్యాత్మికతను శుద్ధి చేసి, పరివర్తన చెందిస్తాయని నమ్ముతారని హైకోర్టు జూన్ 23 నాటి ఉత్తర్వులో పేర్కొంది.ఒక జంట మధ్య జరిగిన వివాహాన్ని చెల్లనిదిగా ప్రకటించడానికి నిరాకరించిన ఫ్యామిలీ కోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ, యూకేలో నివసిస్తున్న ఒక వ్యక్తి దాఖలు చేసిన అప్పీల్‌పై ఈ తీర్పు వెలువడింది.గతేడాది నవంబర్‌లో ఫ్యామిలీ కోర్టు




ఇచ్చిన ఉత్తర్వును రద్దు చేస్తూ, జస్టిస్ ఇలేష్ వోరా, జస్టిస్ ఆర్.టి. వాచ్ఛానిలతో కూడిన డివిజన్ బెంచ్, సప్తపది వంటి ఆవశ్యకమైన వేడుకలను నిర్వహించడమే హిందూ వివాహానికి పునాది అని తన ఉత్తర్వులో పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రతిని సోమవారం అందుబాటులోకి తెచ్చారు.సప్తపది వంటి వేడుకలు.. అంటే వధూవరులు పవిత్రమైన అగ్ని ముందు కలిసి ఏడు అడుగులు వేయడం వివాహానికి పవిత్రమైన సంస్కారంగా ఆధ్యాత్మిక, సామాజిక, చట్టపరమైన హోదాను కల్పిస్తాయని కోర్టు పేర్కొందిఅసలు కేసేంటి?యునైటెడ్ కింగ్‌డమ్ (ఖఖ) లో నివసిస్తున్న కౌశల్ సోనార్ అనే వ్యక్తికి, అహ్మదాబాద్‌కు చెందిన ఒక మహిళకు పెళ్లయినట్లు ఒక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ వెలుగులోకి వచ్చింది. అయితే, సదరు మహిళ తన తల్లిదండ్రుల వద్దకు వచ్చి మ్యారేజ్ సర్టిఫికేట్ చూపించే వరకు తనకు ఆ పెళ్లి గురించి తెలియదని, తన సంతకాన్ని ఫోర్జరీ లేదా మోసపూరితంగా సేకరించారని కౌశల్ కోర్టును ఆశ్రయించాడు. తమ మధ్య ఎలాంటి హిందూ సంప్రదాయ వివాహ క్రతువులు జరగలేదని, భార్యాభర్తలుగా కలిసి ఉండలేదని స్పష్టం చేశాడు.ఈ వివాహం చెల్లదంటూ కౌశల్ దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో ఫ్యామిలీ కోర్టు కొట్టివేయగా, ఆయన హైకోర్టులో అప్పీల్ చేశారు. విచారణలో.. తమ మధ్య ఎలాంటి సంప్రదాయ వివాహ క్రతువులు జరగలేదని సదరు మహిళ కూడా అంగీకరించింది. దీంతో ఫ్యామిలీ కోర్టు తీర్పును తప్పుబడుతూ హైకోర్టు ఆ వివాహాన్ని రద్దు చేసింది.

# రూ.3 కోట్ల లంచం కేసు.. ఐపీఎస్ అధికారి దీపక్ గహ్లావత్ అరెస్ట్

**న్యూఢిల్లీ, జులై 1:** ఐపీఎస్ అధికారి దీపక్ గహ్లావత్ అరెస్ట్ అయ్యారు. 3 కోట్ల రూపాయల లంచం కేసులో సీబీఐ అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. కేసు వివరాలను అధికారులు బుధవారం మీడియాకు వెల్లడించారు. ఆ వివరాల మేరకు.. దీపక్ ఢిల్లీలోని బీసీఏఎస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. నకిలీ మందుల తయారీ రాకెట్ కేసులో ఆయన 3 కోట్ల రూపాయలు లంచం అడిగినట్లు అధికారులకు తెలిసింది. ఈ నేపథ్యంలోనే దీపక్ నివాసం, కార్యాలయంలో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు.డిజిటల్ పరికరాలు, హార్డ్ డిస్క్‌లు, కీలక పత్రాలతో పాటు 90 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. నకిలీ మందుల తయారీ కేసులో జూన్ 8వ తేదీన సీబీఐ అధికారులు ఢిల్లీ పోలీస్ క్రైమ్




బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ సింగ్, మధ్యవర్తి రాజ్ కుమార్, వ్యాపారవేత్త ఎన్ రాజాపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అదే రోజు సాయంత్రం సింగ్, రాజ్‌కుమార్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. విచారణ సందర్భంగా దీపక్ పేరు వెలుగులోకి వచ్చింది. తన ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించి నకిలీ మందుల తయారీ కేసు నుంచి బయటకు తీసుకు వస్తానని దీపక్.. ఎన్ రాజాకు మాటిచ్చారు.ఇందుకోసం 3 కోట్ల రూపాయలు ఇవ్వమని అడిగారు. అదికూడా 1.5 కోట్ల రూపాయలు ముందుగానే చెల్లించాలని దీపక్ కోరారు. ఏరోసిటీలోని దీపక్ ఆఫీస్‌లో ఈ మేరకు ఓ ఒప్పందం కుదిరింది. దీపక్, ఎన్ రాజాల మధ్య సింగ్ మీడియేటర్‌గా వ్యవహరించాడు. ఎన్ రాజా హవాలా ద్వారా కోటి రూపాయలు సమకూర్చి సింగ్‌కు ఇచ్చాడు. సింగ్ సగం డబ్బులను మరో మీడియేటర్ ప్రభాత్‌కు ఇచ్చాడు. ఈ నేపథ్యంలోనే సీబీఐ అధికారులుఇచ్చాడు. సింగ్ సగం డబ్బులను మరో మీడియే సింగ్‌తో పాటు రాజ్‌కుమా ర్‌ను అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌తో దీపక్ గుట్టురట్టయింది.

# గోవధపై సుప్రీంకోర్టుకు తమిళనాడు ప్రభుత్వం.

**న్యూఢిల్లీ, జులై 1:**గోవధపై నిషేధం విషయంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంలో గోవధను నిషేధిస్తూ గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతి రేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తమిళనాడు సెక్రెటరీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. మద్రాస్ హైకోర్టు తీర్పు.. తమిళనాడు యానిమల్ ప్రిజర్వేషన్ యాక్ట్, 1958కి వ్యతిరేకంగా ఉందని తమిళ నాడు ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలిపింది. తమిళనాడు చట్టం ప్రకారం పదేళ్లు దాటిన గోవులను, సంతానోత్పత్తికి పనికిరాని గోవుల ను, వ్యవసాయం వంటి వాటిలో పనికి ఉపయోగపడని వాటిని వధించవచ్చు. దీనికి సంబంధిత అథారిటీ నుంచి సర్టిఫికెట్ తీసుకుంటే చాలు. అలాగే, ఇతర కేంద్ర



చట్టాలను కూడా తమిళనాడు ప్రభుత్వం ప్రస్తావించింది. దీని ప్రకారం నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని వధించవచ్చని, కానీ, పూర్తిగా గోవధపై నిషేధం విధించే చట్టం లేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ పిటిషన్‌లో హిందూ మక్కల్ కచ్చి సంస్థ యూత్ విభాగం సెక్రెటరీ కే.సూర్య, రాష్ట్ర డీజీపీని ప్రతివాదులుగా పేర్కొన్నారు. విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# మదర్సా బోర్డు రద్దు చేసిన ఉత్తరాఖండ్..



**ఉత్తరాఖండ్** :మదర్సా బోర్డుల విషయంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్తరాఖండ్ మదర్సా ఎడ్యుకేషన్ బోర్డును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిప్రకారం రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి మదర్సాలు రద్దవుతాయి. కొత్త నిబంధన ప్రకారం.. గుర్తింపు కలిగిన మదర్సాలు ఇకపై సాధారణ స్కూల్స్‌గా పరిగణిస్తారు. ఈ మదర్సాలన్నీ రాష్ట్ర మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ అథారిటీ కిందికి వస్తాయి. మదర్సాలను స్కూల్స్‌గా గుర్తిస్తూ, వీటికి సంబంధించిన ప్రణాళికలు, పాఠ్యాంశాలు, పరిపాలన, గుర్తింపు వంటి వాటిని పర్యవేక్షించే బాధ్యత ఈ అథారిటీలదే.

# పదమూడేళ్ల బాలికపై 30మంది సామూహిక అత్యాచారం

**రాజస్థాన్:**రాజస్థాన్‌లో దారుణం జరిగింది. పదమూడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. దాదాపు 30 మంది వరకు అత్యాచారం, లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నిందితులకు సంబంధించిన నాలుగు హోటళ్లను అధికారులు కూల్చేశారు. రాజస్థాన్‌లోని, శ్రీగంగానగర్‌కు చెందిన పదమూడేళ్ల బాలిక జూన్ 18న కిడ్నాప్‌నకు గురైంది. బాలికను స్థానిక రిక్షా కార్మికుడు ఎత్తుకెళ్లి ఒక హోటల్ నిర్వాహకుడికి ఇచ్చేశాడు.ఆ హోటల్ ఓనర్ బాలికపై హోటల్‌లో అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఇతర హోటళ్లకు కూడా బాలికను తీసుకెళ్లాడు. అలా, నాలుగు హోట



ళ్లలో చిన్నారిపై అత్యాచారం, లైంగికదాడి జరిగింది. దాదాపు ఐదు రోజులపాటు బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వివిధ హోటళ్లలో మొత్తం 30 మంది వరకు ఈ దారుణానికి ఒడిగట్టారు. దీంతో బాలిక నొప్పితో ఇబ్బంది పడుతూ, ఏడుస్తుంటే తనకు ఆల్కహాల్ తాగించి, మరీ లైంగిక దాడి చేశారు. ఈ దాడిలో నాలుగు లేదా అంతకుమించి హోటల్స్ ఓనర్స్ ప్రధాన పాత్ర పోషించారు. అంతేకాకుండా ఈ లైంగికదాడిని దాచిపెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.నలుగురు ప్రధాన నిందితులకు సంబంధించిన నాలుగు హోటళ్లను బుధవారం బుల్డోజర్లతో కూల్చేశారు. ఈ ఘటనలో ఇప్పటివరకు మొత్తం 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మిగతావారి కోసం గాలిస్న్తున్నారు. నిందితుల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హరిశంకర్ తెలిపారు. ఈ అత్యాచారంపై స్థానికుల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారీ ఎత్తున నిరసనలు చేస్తున్నారు.

# ఉపాధి లక్ష్యం మారితేనే గ్రామాలకు మహర్దశ !

ఉపాధి హామీ పథకం పేరు మారింది. నింబంధనలు మార్చిన కేంద్రం ప్రభుత్వం వీబీజీరామ్‌జీ అంటే వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవిక మిషన్ పేరుతో కొత్త పథకాన్ని అమల్లోకి తీసుకుని వచ్చింది. పథకం పేరు మారినా పెద్దగా మారిందేమీ ఉండకపోవచ్చు. ఇందులో గతంలో కేంద్రం 90శాతం నిధులు, రాష్ట్రాలు పదిశాతం నిధులు భరించేవి. కానీ ఇప్పుడు కేంద్రం 60శాతం, రాష్ట్రాలు 40శాతం నిధులు భరించేలా మార్పులు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి ఉపాధి కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2006లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి శ్రీకారం చుట్టింది. కూలీలకు ఉపాధి కల్పించే పథకంగా పేరు సంతరించుకున్న ఉపాధి హామీ పథకం ఇక వీబీజీరామ్‌జీ పేరుతో జులై1 నుంచి అమలు చేయనున్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులను సమకూర్చేవి. వీబీజీరామ్‌జీకి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించనున్నాయి. ఈలెక్కన రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం అదనంగా నిధులు భరించాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకం అమలుతో వలసలు తగ్గడంతో పాటు,గ్రామీణప్రాంత ప్రజలకు ఎంతోకొంత ప్రయోజనకరంగా మారింది. వీబీజీరామ్‌జీతో ఉపాధి కూలీలకు మేలు చేకూరనుంది. పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే, వేలకోట్లు ఖర్చు చేసినా గ్రామాల్లో పెద్దగా మార్పులు కానరాలేదు. ఈ పథకం పేరు మార్చిన పెద్దలు విధానలను పట్టించుకున్నట్లుగా లేదు. గ్రామాల్లో ఇప్పుడు వ్యవసాయ కూలీల కొరవ ఉంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు వెనక్కి పోయాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. చెరువులు కుంటలు మాయం అవుతున్నాయి. పచ్చదనం పగటికలగా మారింది. పర్యావరణ విధ్వంసం యధావిధిగా సాగుతోంది. చెరువుల పునరుద్దరణ సాగాలి. నాలాల పూడికతీతలు చేయాలి. వాననీటి సంరక్షణ పథకాలు చేపట్టాలి. ఈ క్రమంలో వీటన్నింటిని ఇందులో చేర్చి పక్కాగా కొత్త పథకం ద్వారా దేశ నిర్మాణం చేయగల గాలి. అప్పుడే వెచ్చించిన డబ్బులకు ప్రతిఫలం దక్కుతుంది. కేవలం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఏదో ఒక పనిచేయించామన్న రీతిలో పథకం సాగరాదు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలు ఆలస్యమయ్యేవి. ఒక్కోసారి నెలలు గడిచినా డబ్బులు జమయ్యేవి కావు. నూతన పథకంలో వేతనాలు ఆలస్యమైతే కూలీలకు పరిహారం చెల్లించనున్నారు. పనిచేసిన తరువాత 15 రోజుల్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో వేతనం జమ చేయనున్నారు. అలస్యమైతే పరిహారం ఇవ్వనున్నారు. గతంలో కాకుండా ప్రతి కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పించనున్నారు. వీబీజీరామ్‌జీ పథకాన్ని మూడుగా విభజించారు. పనుల్లో పారదర్శకత పెంచడడంతోపాటు అరు నెలలకోసారి సామాజిక తనిఖీలు చేయనున్నారు. వేతనాల చెల్లింపు వివరాలను బహిరంగంగా వెల్లడించ నున్నారు. ఫిర్యాదుల స్వీకరణకు సరికొత్త వ్యవస్థలను వినియోగంలోకి తీసుకురానున్నారు. కొత్త పథకంపై తెలంగాణ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఇటీవల కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో జరిగిన భేటీలో మంత్రి సీతక్క తమ అభ్యంతరాలను తెలియచేసింది. కేంద్రం కూడా రాష్ట్రాల అభ్యంతరాలతో పాటు, పనుల నిర్వహణపై సూచనలు సలహాలు తీసుకుని ఉంటే బాగుంటుంది. ఎందుకంటే చేపట్టే పనులు గ్రామాల ఆర్థిక పరిస్థితిని మార్చగలిగేలా ఉండాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీత, భవనాల నిర్మాణం, కాలువల నిర్మాణం, మొక్కల పెంపకం, కొతుల నిర్మూలన వంటి పనులన్నీ ఇందులోకి తీసుకుని రాగలిగితే మంచిది. ఇకపోతే వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ కొత్త ఉపాధి పథకంలో అయినా ఈ సమస్యకు పరిష్కారం చూపగలగాలి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడు వర్షాలు అంతంతమాత్రంగానే ఉండనున్నాయి. ఈసారి అనేక ప్రాంతాల్లో నైరుతి వర్షించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. జూన్



నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై తీవ్ర ప్రభావం ఉండబోతోంది. దీంతో దేశవ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్యమవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భాల్లో ఉపాధి పనులతో సమస్యలను ఎదుర్కొనేందుకు ఎదురీదాలి. గ్రామాల్లో నీటి వనరులను పెంచే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మొక్కలను పెంచాలి. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనికి విరుగుడుగా ప్రధానంగా భూగర్భ జాలాలను పెంచుకోవాలి. వాననీటిని ఒడిసిపట్టాలి. ఈ పనులకు అవసరమయ్యే కూలీలను ఉపాధి పథకం ద్వారా భర్తీ చేయగలగాలి. అప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మార్గం చూపినవారం అవుతాం.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు మరింత ఆలస్యం

### పెద్దగా ప్రభావం ఉండేలా కనిపించని పరిస్థితి

### వరి బదులు ఆరుతడి పంటలపై సిఎం రేవంత్ సూచనలు



**హైదరాబాద్,జూలై1:** నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. తాజాగా సిఎం రేవంత్ రెడ్డి కూడా ఇదే విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదని, అందువల్ల రైతులు ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలని కోరారు. వరికి అనవరమైన నీరు లభించనప్పుడు, ఆరుతడి పంటలవైపు మళ్లాలని అన్నారు. దీంతో రైతులు కూడా ఈదిశగా ఆలోచన చేయాల్సి ఉంది. అదేపనిగా వరి పండించడం వల్ల కూడా రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ఈ అవకాశాన్ని ఆసారగా తీసుకుని మార్పుకోసం ప్రయత్నిస్తే మంచిదే. ఎందుకంటే వర్షాలు పడతాయో లేదో తెలియడం లేదు. ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో నారు వేసే పరిస్థితి లేదు. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సిఎం ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంగా కనిపిస్తోంది. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్ధ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగివున్న ట్రక్కును ఢీకొన్న బస్సు
- మంటలు చెలరేగడంతో ఏడుగురు సజీవ దహనం



**దౌసా,జూలై1:** రాజస్థాన్‌లో బుధవారం తెల్లవారు జామున ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. దౌసా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు, నిలిపి ఉంచిన ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు ప్రయాణికులు సజీవదహనమయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. బస్సు వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన ఉన్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు క్షణాల వ్యవధిలోనే బస్సులో భారీగా మంటలు వ్యాపించాయి. ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి. ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. 22 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు,÷ర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి అతివేగమే కారణమా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# వీబీ-జీ-రామ్-జీ పథకానికి నేడు శ్రీకారం

### తిరుపతి జిల్లాలో ప్రారంభించనున్న మంత్రులు

### ముఖ్య అతిథులుగా సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాక



**తిరుపతి,జూలై1:** రాష్ట్రంలో మాత్రం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జూలై 2వ తేదీన పథకాన్ని తిరుపతిలో ప్రారంభించనున్నారు. అదేరోజు జిల్లాలో కొత్త పథకం అమలులోకి రానుంది.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.. బుధవారం నుంచి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్, అజీవిక మిషన్ గ్రామీణ్ (వీబీ-జీ-రామ్-జీ)'గా మారింది. వలసలకు అడ్డుకట్ట వేస్తూ 2006లో కేంద్ర ప్రభుత్వం గ్రామీణులకు పనులు కల్పిస్తూ తీసుకొచ్చిన ఎంజీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ మంగళవారంతో ముగిసింది. బుధవారం నుంచి వీబీ-జీ-రామ్-జీ అమల్లోకి వస్తున్నా.. గురువారం తిరుపతి జిల్లాలోని ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లె పంచాయతీ మంగంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, కమలేష్ పశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. కాగా, ప్రతి మండలం లోనూ ఒక పంచాయతీలో.. వీబీ-జీ-రామ్-జీ పథకాన్ని బుధవారం నుంచి అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)ద్వారా కొత్త పథకాన్ని కొనసాగించనున్నారు. ఇందుకోసం డ్వామా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. కాగా, ఇప్పటి వరకు కూలీలకు తప్పనిసరిగా వంద రోజుల ఉపాధి పనులు కల్పిస్తున్నారు. వీబీ-జీ-రామ్-జీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉండి ఉపాధి పనులకు వచ్చే ప్రతి కుటుంబానికి ఏటా 125 పనిదినాలు కల్పిస్తారు. రెండు వారాలకు ఒకసారి ఆన్‌లైన్ ద్వారా నగదు చెల్లిస్తారు.

ఒకవేళ చెల్లింపుల్లో జాప్యం జరిగితే, ప్రత్యేక పరిహారం చెల్లిస్తారు. ఆరు నెలలకు ఒక సారి సామాజిక తనిఖీలు నిర్వహిస్తారు. క్షేత్ర స్థాయిలోని లోపాలు ఎప్పటికప్పుడు సవరించడానికి కూలీల నుంచి ఫిర్యాదుల స్వీకరణ, త్వరతగతిన పరిష్కారం చేపట్టనున్నారు. పశువుల కొట్టాలు,

కంపోస్టు పిట్స్, అమృత్/మినీ అమృత్ సరోవర్లు, పశువులకు చెరువులు, పూడికతీత, పునరుద్ధరణ, చెక్‌డ్యాంల పూడికతీత, ఫీడర్లు, ఫీల్డ్ ఛానెల్లు, తవ్విన చెరువులు, చేపల చెరువులు, పశు మేత అభివృద్ధి, ఇంకుడు కుంటలు, మేజిక్ కాలువలు, రీ బుష్ ఎ÷-లాంటేషన్, కొత్త చెక్ డ్యాంలు, ఎలాంటేషన్, నర్సరీలు, సీసీ రోడ్లు, అప్రోచ్ రోడ్లు, బీటీ రోడ్లు, ట్రెంచ్‌లు తదితర పనులు చేపట్టనున్నారు. ఈ పనులను చూస్తుంటే.. రైతులకు పాక్షికంగా మేలు చేసేలా ఉంది. నూతన సంస్కరణలతో వ్యవసాయరంగానికి, రైతాంగానికి పూర్తిగా ప్రయోజనం చేకూరనుంది.

గురువారం, జులై 02, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 8

# తొండం లేని వినాయకుడు- ప్రపంచంలోనే ఏకైక నరముఖ బాల గణపతి ఆలయం ఇదే!

సాధారణంగా వినాయకుని స్వరూపం అనగానే చిన్న చిన్న కళ్లు, పెద్ద చెవులు, అతి పెద్ద బొజ్జ, తొండంతో కూడిన స్వరూపం మన కళ్ల ముందు కదలాడుతుంది. సాధారణంగా గజముఖం తో దర్శనమిచ్చే దర్శనమిచ్చే వినాయకుడు ఒకచోట మాత్రం మనవాకారంలో దర్శనమివ్వడం విశేషం, అది కూడా తొండం లేకుండా! ఈ ప్రత్యేకమైన గణపతి ఆకారం ప్రపంచంలో మరెక్కడా ఉండదు.నరముఖ వినాయక ఆలయం ఎక్కడ ఉంది?మానవుని ముఖంతో తొండం లేకుండా ఉండే ఆది గణపతి ఆలయం తమిళనాడు రాష్ట్రంలోని తిలతర్పణపురి గ్రామంలో ముక్తీశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసి ఉంది. ఈ దేవాలయంలో మానవ రూపంలో వినాయకుడు దర్శనమిస్తాడు. ఈ గుడి తొండం లేని ఏకైక దేవాలయంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. మానవ రూపంలో కనిపించే ఈ దేవుడిని 'నర ముఖ' గణపతిగా పిలుస్తారు. ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు ముక్తీశ్వరర్?గా స్వర్ణవల్లి సమేతుడై వెలసి ఉన్నాడు.



తిలతర్పణపురి పేరు ఇలా వచ్చింది

పూర్వం శ్రీరాముడు దశరథ మహారాజు మరణానంతరం భారతదేశమంతా తిరిగి ఎన్నో చోట్ల పిండాలు పెట్టినప్పటికీ తన తండ్రికి ముక్తి లభించకపోవడంతో శివుని ప్రార్థించగా పరమశివుడు ఇక్కడ ఉన్న కొలనులో స్నానం చేసి తన తండ్రికి పితృ తర్పణాలు వదిలి పెట్టమని చెప్పినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. శ్రీరాముడు తర్పణాలు విడిచిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రాన్ని "తిలతర్పణపురి" అంటారు. తిలలు అంటే నువ్వులు, తర్పణాలు అంటే నీటిని విడిచి పెట్టడం, పురి అంటే స్థలం. శ్రీరాముడు తన పితృదేవతలకు సద్గతులు కల్పించడం కోసం నువ్వుల నీటిని విడిచి పెట్టిన ప్రదేశం కాబట్టి ఈ క్షేత్రానికి తిల తర్పణపురి అని పేరు వచ్చింది.లింగాలుగా మారిన శ్రీరాముని పూర్వీకులు

తిలతర్పణపురిలో రాములవారు తన తండ్రి అయిన దశరథునికి నాలుగు పిండాలు పెట్టగా ఆ వంశంలోని వారు లింగాల రూపంలో మారటం జరిగిందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అందువల్ల ఈ ఊరిని తిలతర్పణపురిగా వ్యవహరించసాగారు.

పవిత్ర ధామంఈ ఆలయం ముఖ్యంగా భారతదేశంలోనే 7 మోక్ష ధామాలుగా భావించే కాశీ, రామేశ్వరం, శ్రీవాణ్యం తిరువెంకాడు, గయ, త్రివేణి సంగమంతో సరిసమానమైన పవిత్ర స్థలంగా ఖ్యాతి చెందింది.

పితృదోషాలు నుంచి విముక్తి

ఎవరైతే తమ పూర్వీకులకు పితృ కార్యక్రమాలు నిర్వహించలేక ఎన్నో బాధలతో ఇబ్బంది పడుతుంటారో వారు ఈ ఆలయాన్ని దర్శించి పెద్దలకు తర్పణాలు వదలటం ద్వారా ఆ దోషాల నుంచి విముక్తి పొందగలరు.

నరముఖ బాల గణపతి ప్రత్యేకత

అంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే ఇక్కడ నర ముఖంతో ఉన్న గణపతి బాల గణపతిగా పూజలందుకుంటున్నాడు. గర్భాలయంలో గణపతి తొండం లేకుండా బాలగణపతి రూపంలో మనిషి ముఖంతో వెలసి ఉండడం విశేషం. ఇలాంటి ఆలయం చాలా అరుదుగా ఉంటుంది. దీన్నే ఆది వినాయక ఆలయం అని కూడా పిలుస్తారు.

ఇతర ఉపాలయాలు

తిలతర్పణపురి క్షేత్రంలో నరముఖ గణపతి తో పాటు పరమేశ్వరుడిని, స్వర్ణవల్లి దేవిని, సరస్వతి దేవిని కూడా దర్శించుకోవచ్చు.

అగస్త్యుడు పూజించే గణపతి

ప్రతి మాసంలో పౌర్ణమి తరువాత వచ్చే సంకటహర చతుర్థి రోజు అగస్త్య మహర్షి స్వయంగా ఆది వినాయకుడిని పూజిస్తారని ఇక్కడి భక్తుల విశ్వాసం. ఈ నరముఖ గణపతిని పూజించడం వల్ల విద్యార్థులకు బుద్ధి బలం పెరుగుతుందని, అఖండ విజయాలు సాధిస్తారని నమ్మకం. అంతేకాదు నరముఖ గణపతి దర్శనంతో కుటుంబ సంబంధాలు బలపడతాయని, కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

ఎలా చేరుకోవాలి?

తిలతర్పణపురి నరముఖ గణపతి ఆలయం తమిళనాడులోని కూతనూరు సరస్వతీ ఆలయానికి 3 కి. మీల దూరంలోను, తిరునల్లార్ శని భగవానుని ఆలయానికి 25కి.మీ ల దూరంలోను వెలసి ఉంది.

సిద్ధి బుద్ధిని ప్రసాదిస్తున్న ఈ నరముఖ గణపతి ఆలయాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమఃఅంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం .

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.



భారత్?లో ఆఫ్-రోడ్ రేసింగ్?పై 'హోండా' ఫోకస్- కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం!

ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ ఒ స్కూటర్ ఇండియా (ఎమీ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి

భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎమీ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపార మైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది.ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅఖ రాఅవ మీఖఎవ ఖఎవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్?సైకిల్ రేసింగ్ ఛాంపియన్?షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది.

అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీాఖీ250= వీశీశీ3-ంజూపంపిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది.

మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!



నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

### గురువారం పరిహారం!

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

### దక్షిణామూర్తి ఆరాధన

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

### కొబ్బరి చిప్పలో దీపారాధన

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

### గోపూజ

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంవారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

### దత్త పారాయణ

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

### గురు క్షేత్రాల దర్శనం

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాధుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

### పిల్లలు మాట వినడం లేదా!

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరఫున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరఫున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శు భాలు పొందవచ్చు.

### ఓం శ్రీ గురుభ్యోనమః!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# వేంకటేశుని నామస్మరణతో 32 వేల సంకీర్తనల- భక్తి సాగరంలో అమృతధారగా అన్నమయ్య జీవితం

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే!' అంట ఈ చరాచర సృష్టి మొత్తం వ్యాపించి ఉన్నది శ్రీనివాసుడే అని భావించి తన కీర్తనలతో కొండలలో నెలకొన్న కోనేటిరాయుని స్వరాభిషేకం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.జననంఎందరో మహనీయులు జన్మించిన వైశాఖమాసంలోనే శ్రీ అన్నమాచార్యులు కూడా జన్మించాడు. అన్నమయ్య మే 9, 1408 వ సంవత్సరంలో కడప జిల్లా మండలంలోని తాళ్లపాకలో జన్మించారు.



### అదృశ్య తేజస్సు ప్రసాదించిన దివ్య ఖడ్గం

శ్రీనివాసుని భక్తులైన నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో తీవ్ర వ్యధకు గురయ్యారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. తమకు సంతానం ప్రసాదించమని ఆ దంపతులు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమల చేరుకొని స్వామి మందిరంలోకి ప్రవేశించారు. గరుడ స్థంభం వద్ద సాష్టాంగపడి మ్రొక్కారు. ఆ సమయంలో వాళ్లకు ఏదో మైకం కమ్మినట్లైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే ఒక తేజస్సు కనిపించి ధగధగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. ఆ విధంగా వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించాడు. వాళ్లు పరమానందంతో వేంకటపతిని దర్శించి, సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

### అన్నమయ్య జననం

కొంతకాలానికి లక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖ మాసం పౌర్ణమి రోజు విశాఖ నక్షత్రంలో ఆ పుణ్య దంపతులకు అన్నమయ్య జన్మించాడు. ఆ దంపతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బాల్యంలో అన్నమయ్య మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతి మీద జోల పాడితే నిద్ర పోయేవాడు.

### తిరుమల పయనం

ఊరికే పాటలు పాడుతూ ఉంటే జీవనం ఎలా సాగుతుందని పెద్దలు మందలించిన మీదట పశువుల కోసం గడ్డి కోయడానికి అడవికి వెళ్లిన అన్నమయ్య జీవితం ఆ రోజు నుంచి గొప్ప మలుపు తిరిగింది. వేంకటనాథుని దర్శనం కోసం తిరుమల వెళ్తున్న యాత్రికుల గుంపుతో కలిసి తిరుమల చేరుకున్నాడు.

### శ్రీవారి దివ్య దర్శనం

బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్య పాదాలతో, కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

**వివాహం**కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

అన్నమయ్య తిరుమలలో ఉన్నాడని తెలిసి అతని తల్లిదండ్రులు ఇంటికి రమ్మని బ్రతిమాలి తిరిగి తీసుకు వెళ్లారు. తిమ్మక్క, అక్కమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహం చేసుకున్నాడు. తిరిగి తన భార్యలతో కలిసి శ్రీనివాసుని దర్శించినప్పుడు శ్రీవారికి రోజుకొక సంకీర్తన వినిపించాలని నిర్ణయిం చుకుం టాడు. అప్పటి నుంచి అన్నమయ్య శ్రీవారి మీద పుంఖానుపుంఖాలుగా కీర్తనలు రచించగా, అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు.

### రాజాశ్రయం

కొంతకాలం అన్నమయ్య సాళ్వ నరసింగరాయలు ఆస్థానంలో రాజును ఆశ్రయించి ఉన్నాడు. కానీ రాజాశ్రయం తనకు సరైనది కాదని తలచిన అన్నమయ్య తిరుమల చేరాడు. తన శేషజీవితాన్ని స్వామి సన్నిధిలో నిత్యారాధనలో, సంకీర్తనా దీక్షలో గడిపాడు. ఈ దశలో బహుశా ఆధ్యాత్మిక సంకీర్తనలు అధికంగా రచించాడు.

### వేంకటేశ్వరునితో ఐక్యం

95 సంవత్సరాలు జీవించి, వేంకటేశుని సేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న అన్నమయ్య ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు 1503 ఫిబ్రవరి 23 రోజున శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వామిలో ఐక్యమయ్యాడు. ఆ కాలంలో రాగిరేకుల మీద రాసిన తిధుల కారణంగా అన్నమయ్య జనన, మరణ విశేషాలు లోకానికి తెలుస్తున్నాయి. నేటికీ ఏడుకొండలవాడు అన్నమయ్య వంశస్థులు పాడే సుప్రభాతంతో మేల్కొంటాడు. లాలిపాట తో నిద్రపోతాడు. భక్తి మార్గంలో పయనిస్తూ దాదాపు 32 వేల సంకీర్తనలతో శ్రీనివాసునికి స్వరాభిషేకం చేసిన అన్నమయ్య జయంతి ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తారు. ఆ మహనీయుని జన్మదినం రోజు అన్నమయ్య చూపిన భక్తి మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి. ఓం నమో వేంకటేశాయ!


ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసి ంచాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ మేకల శ్రీనివాస్ కు సన్మానం




ఓదెల : జులై 01 : పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలో డాక్టర్స్ డే సంద ర్భంగా పోత్కపల్లి గ్రామంలో డాక్టర్ మేకల శ్రీని వాస్ యాదవ్ కు సన్మానం చేసిన వాసవి క్లబ్ స భ్యులు, ఆర్యవైశ్య యూత్ ఓదెల మం డలం అధ్యక్షులు పుల్లూరి పృథ్వీరాజ్,కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు కండెం వేణు,వాసవి క్లబ్ ఓదెల మండలం అధ ్యక్షులు కండెం మణితేజ,వాసవి వనిత క్లబ్ అ ధ ్యక్షురాలు,కండెం మమత పోత్కపల్లి ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు పుల్లూరి రాజకుమార్, వాస వి క్లబ్ ట్రెజర్ గర్రెపెల్లి శ్రీకాంత్, సెక్రటరీ చైతన్య ప్రసాద్, తదితరులు పాల్గొనారు.

## రాజన్న కు ఘనమైన వీడ్కోలు



ఓదెల : జులై 01 : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి లో ఆ ఫీస్ సభర్డినేట్ గా 40 ఏళ్ల సర్వీసు అన ంతరం పదవీ విరమణ పొందారు, సందర్భంగా ఏ ర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం లో గ్రామ పాలక వర్గం మాజీ ఎంపీపీ గంట రాములు మాట్లాడుతూ తాను ఎంపీపీ గా ఉన్న కాలం లో తానతొ ఉన్న అనుభవాన్ని అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఆయన సేవలను కొనియాడారు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమం లో పాల్గొని మండలం లో వారి చిన్న తనం లో ఆయన చేసిన సహాయ సహకారలు గుర్తు చేస్తూ కొని యాడారు, ఓదెల ఎంఈఓ రమేష్ మాట్లా డుతూ, రాజన్న నోట్లో నాలుక లాగా మెదిలిన మనిషి అని అలాంటి రాజన్న పదవీ విరమణ పొందడం కొంత బాధిస్తుంది అని ఐనా తన మిగతా జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మ ంలో విద్యార్థులు గ్రామస్తుల మధ్య రాజన్నకు గణమైన వీడ్కోలు పలికారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుగర్ మరియు బ్లడ్ గ్రూప్ టెస్టులు




నారాయణఖేడ్ జులై 1 :లయన్స్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, నారాయణఖేడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు లయన్ బి. సాయి సం గమేశ్వర్ నాయకత్వంలో ఉచిత మధుమేహ (డయాబెటిస్) మరియు రక్త గ్రూపు నిర్ధారణ శి బిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్లో బల్ డయాగ్నస్టిక్స్, రాయి పల్లి రోడ్, నారా య ణఖేడ్ సంస్థ సహకారం అందించింది. ఈ కార్య క్రమంలో అధ్యక్షులు బి. సాయి సం గ మేశ్వర్, కార్యదర్శి బి. మల్లేష్, కార్యక్రమ చైం్మన్ అబ్రార్ అహ్మద్, సయ్యద్ యూసుఫ్, రా జేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబి రం లో మొత్తం 49 మంది సభ్యులు సేవలు పొందారు.

## గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలి: ఎస్సై సర్తాజ్ పాషా



కొమరంబీమ్ ఆసిఫాబాద్ :జులై 01 :కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ పోలీస్ స్టేష న్‌లో గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాము ఖ్యతపై సర్పంచులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సర్తాజ్ పాషా మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, రహదారులు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాల నివారణకు, నేరస్థులను త్వరగా గుర్తించేందుకు ఎంతో ఉపయోగ పడు తుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజల భద్రత మరింత మెరుగు పడు తుందని, ప్రతి గ్రామ పంచాయతీ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమార్కుల ఆగడాలకు అడ్డేది..?

- ●కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా
- ●సర్వే నెం.307 లోని సర్కారు భూమి మాయం
- ●లక్షల్లో పలుకుతున్న భూమి ధర..
- ●రెవెన్యూ అధికారుల సపోర్ట్..!
- ●ఉన్నతాధికారులు దృష్టిసారించాలని స్థానికుల డిమాండ్







భూ కబ్జాదారుడు రాజేంద్ర



భూ కబ్జాదారుడు వీరాంజనేయులు.



కుత్బుల్లాపూర్ : జూలై 01 (పీపుల్స్ న్యూస్) రాజధాని నగరం హైదరాబాద్ లో భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఎక్కడ ఖాళీ జాగ కనబడితే అక్కడ కర్చీఫ్ వేస్తున్నారు. ప్రభుత్వ, అసైన్డ్ ల్యాండ్ లను పూర్తిగా పోతం పెడుతున్నారు. కబ్జాకోరులకు ప్రభుత్వ అధికారులు ఫుల్ సపోర్ట్ చేస్తున్నారు. రూ. లక్షల్లో జీతాలు తీసుకునే అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి మాముళ్ల తీసుకుంటున్నారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తుండడం వల్లే కబ్జాల పర్వం కొనసాగుతున్నదని స్థానికులు విమర్శించుకుంటున్నారు. డబ్బు ఆశ చూపి అధికారులతో పని చేయించుకుంటున్నారు. భాగ్యనరంలో ఇలాంటి ఘటనలు అనేకం ఉన్నాయి. తాజాగా, స్థానిక కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని, గాజులరామరం సర్వే నెంబరు 307నందు, ప్రభుత్వ భూములు కబ్జాకి గురవుతున్నాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సహకారంతో ప్రభుత్వ భూములను యధేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. స్థానిక అధికారుల అలసత్వంతో, ఆంధ్ర ప్రాంతానికి చెందిన వీరంజనేయులు, రాజు, రాజేంద్ర, అనే కబ్జాదారుల పుణ్యమా అంటూ గాజుల రామరం రెవెన్యూ సర్వే నెం. 307లోని ప్రభుత్వ భూమి పూర్తిగా కబ్జాకి గురైంది. ఈ ప్రభుత్వ భూమి పోలీసు ఆర్మ్డ్ కి 87.25 ఎకరాలు కేటాయించినట్లు కలెక్టర్ ప్రోసీడింగ్ ఆర్డర్ జారీ చేసినప్పటికీ, కూడా యధేచ్ఛగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పట్టించుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం చూసిచూడనట్లు వ్యవహరించండం గమనార్హం. స్థానిక ప్రాంతంలో ప్రధాన రహదారి వెంబడి గజం ధర లక్ష రూపాయలకు పైగా పలుకుతుండడంతో రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు పలువురు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు చొరవ చూపకపోవడం విడ్డూరం. స్థానిక ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, ప్రభుత్వ భూములను కాపాడి ప్రజా అవసరాలకై వినియోగించాలని స్థానిక వాసులు కోరుకుంటున్నారు. ఇకనైన ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని, వీరంజనేయులు, రాజు, రాజేంద్ర, అనే కబ్జాకోరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్ కరణ్ రెడ్డిని అభినందించిన కాంగ్రెస్ నేత సూదిని జగదీశ్వర్ రెడ్డి



గుర్రంపోడు, జులై 01 :నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా అదనపు బాధ్యతలను స్వీకరించిన జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు సూదిని జగదీశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా అబి నందించారు జడ్పీ సీఈవోగా ప్రేమ్‌కరణ్‌రెడ్డి ఇటీవల అదనపు కలెక్టర్‌గా ప్రభుత్వం నుండి కొత్త బాధ్యతలు అందుకున్న ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆయన కార్యాలయంలో జగదీశ్వర్ రెడ్డి ఒంటరిగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలి యజేశారు. అనంతరం జరిగిన ఈ భేటీలో జిల్లాలోని స్థానిక సంస్థల బలోపేతంతో పాటు, మండల పరిధిలో ఉన్న పలు ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి పనులపై వారు సుదీర్ఘంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభి వృద్ధికి అధికారులకు ప్రజా ప్రతినిధిగా తాను ఎల్లప్పుడూ పూ ర్తి సహకారం అందిస్తానని జగదీశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా హా మీ ఇచ్చారు. సమర్థుడైన అధికారిగా పేరున్న ప్రేమ్ కరణ్ రెడ్డి నే తృత్వంలో జిల్లాలోని స్థానిక సంస్థలు మరింత అభివృద్ధి పథ ంలో ముందుకు సాగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# యూరియా కోసం రైతుల పోరాటం...

- కొరతా నిర్వహణలో లోపాలా బుకింగ్ విధానం రైతులకు వరమా, భారమా
- యూరియా యాప్ రద్దు,చెయాలి పాతవిదానం అమలు చేయాలి
- కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బోట్పెల్లి జైరామ్



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :జులై 01 :**వ్యవసాయం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతు పండించిన పంటతోనే దేశ ఆహార భద్రత నిలబడుతోంది. అయితే, ప్రతి వానాకాలం ప్రారంభంలో రైతులను వెంటాడే ప్రధాన సమస్యల్లో యూరియా ఎరువు కొరత ఒకటి. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి పునరావృతమైందని పలువురు రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి యూరియా అంద కపో వడం, రైతు వేదికల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన పరి స్థితి, ఆన్‌లైన్ బుకింగ్ విధానంపై అసంతృప్తి, ఎకరానికి నాలుగు బస్తాల పరిమితి, కొందరు చేస్తున్నట్లు చెబుతున్న అవకతవకల ఆరోపణలు ఇవన్నీ కలిపి రైతుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీశాయని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బోట్పెల్లి జైరామ్ ఘాటుగా పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ... యూరియా కొరతపై సమగ్ర నేపథ్యం పంటల పెరుగుదలలో నత్రజని (నైట్రోజన్) కీలక పాత్ర పోషిస్తుంది. యూరియా అందుకు ప్రధాన ఎరువు. వరి, పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి పంటలకు సరైన సమయంలో యూరియా వేయకపోతే దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అందువల్ల రైతులు అవసరమైన సమయంలో యూరియా కోసం ప్రయత్నిస్తుంటారు. రైతుల వాదన ప్రకారం, సాగు విస్తీర్ణానికి అనుగుణంగా సరిపడా నిల్వలు లేకపోవడం లేదా పంపిణీ వ్యవస్థలో లోపాలు ఉండడం వల్ల కొరత కనిపిస్తోందని భావి స్తున్నారు. అయితే వాస్తవ పరిస్థితిని నిర్ధారించడానికి సంబంధిత అధికారుల వివరాలు కూడా అవసరం అన్నారు. రైతు వేదికల వద్ద వాస్తవ పరిస్థితులు ఉదయం నుంచే రైతులు రైతు వేదికలకు చేరుకుని గంటల తరబడి నిరీక్షిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారన్నారు. ఈరోజు స్టాక్ వస్తుందట అనే సమాచారంతో వచ్చిన రైతులు సాయంత్రం వరకు వేచి చూసి ఖాళీ చేతులతో వెనుదిరుగుతున్నామని వాపోతున్నారు. చాలా మంది రైతులు తమ పొలాల్లో పనులను వదిలేసి యూరియా కోసం తిరుగుతున్నారని, రోజంతా సమయం, ప్రయాణ ఖర్చు, కూలి నష్టం కలిపి అదనపు భారం పడుతోందని చెబుతున్నారు.

ఎకరానికి నాలుగు బస్తాల కేటాయింపుపై విశ్లేషణ

కొన్ని ప్రాంతాల్లో ఎకరానికి నాలుగు బస్తాల చొప్పున మాత్రమే యూరియా ఇస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఈ పరిమితి అన్ని పంటలకు, అన్ని నేలలకు ఒకే విధంగా వర్తిస్తే సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వ్యవసాయ రంగంలో పనిచేసే కొం దరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే యూ రియా అవసరం పంట రకం, నేల స్వభావం, పంట ఎదుగుదల దశ వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి కేటా యింపు విధానం స్థానిక వ్యవసాయ అవసరాలను దృష్టిలో పెట్టు కుని అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు సూచి స్తున్నారు. ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు డిజిటల్ విధానాలు పారదర్శకత కోసం తీసుకొచ్చినప్పటికీ, వాటి అమలులో గ్రామీణ వాస్తవ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. రైతులు చెబుతున్న ప్రధాన సమస్యలు స్టాక్ ఎప్పుడు ఓపెన్ అవుతుందో ముందస్తు సమాచారం లేకవోవడం. కొద్ది సమయంలోనే బుకింగ్ ముగిసిపోవడం. సర్వర్ సమస్యలు..ఓటిపి ఇతర లోపం ఆలస్యంగా రావడం. సాంకేతిక పరిజ్ఞానం లేక బుకింగ్ పూర్తి చేయలేకపోవడం. ఇతరులపై ఆధారపడాల్సి రావడం. దీంతో ఆన్‌లైన్ విధానం అందరికీ సమానంగా ఉపయోగపడడం లేదని పలువురు రైతులు అభిప్రా యపడుతున్నారు. స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యం లేని రైతుల ఇబ్బందులు గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక మంది రైతులు సాధారణ కీప్యాడ్ మొబైల్ ఫోన్లనే ఉపయోగిస్తున్నారు. కొందరికి ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కూడా పరిమితంగానే ఉంది. ఇలాంటి రైతులు బుకింగ్ కోసం మీ సేవా కేంద్రాలు, బంధువులు, దుకాణదారులు,ఇతరుల మొబైల్ ఫోన్లపై ఆధార పడాల్సి వస్తోందని చెబుతున్నారు. డిజిటల్ వ్యవస్థ అందరికీ సమాన అవకాశాలు కల్పించాలంటే సాంకేతికంగా వెనుకబడిన రైతులకు కూడా ప్రత్యామ్నాయ సౌకర్యాలు ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫెర్టిలైజర్ దుకాణాల నిర్వహణపై ఆరోపణలు కొం తమంది రైతులు ఫెర్టిలైజర్ దుకాణాల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక దుకాణంలో స్టాక్ లేదని చెప్పి మరో దుకాణానికి పంపించడం, స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం వంటి సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబ ంధిత దుకాణాల యాజమాన్యం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడిస్తే పరిస్థితిపై స్పష్టత వస్తుంది. బుకింగ్‌లో అవకతవకలు, లంచాల ఆరోపణలు కొంతమంది రైతులు బుకింగ్ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. అలాగే మామూలు (లంచం) ఇస్తే కొందరికి సులభంగా యూరియా అందుతోందని కూడా ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలకు ప్రస్తుతం స్వతంత్రంగా నిర్ధారిత ఆధారాలు ప్రజలకు అందుబాటులో లేవు. అందువల్ల వీటిని ఆరోపణలుగానే పరిగణించాలి. సంబంధిత అధికారులు ఫిర్యాదులు స్వీకరించి, పారదర్శక విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుంది. అధికారుల బాధ్యతలు, విధానపరమైన లోపాలు వ్యవసాయ శాఖ, సహకార సంఘాలు, సరఫరా సంస్థలు కలిసి రైతులకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉంది. రైతుల సూచనల ప్రకారం మెరుగుపరచాల్సిన అంశాలు స్టాక్ వివరాలను ప్రతిరోజూ బహిరంగంగా ప్రకటించడం. బుకింగ్ ప్రారంభ సమయాన్ని ముందుగానే తెలియజేయడం. గ్రామ స్థాయిలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం. రైతు వేదికల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించడం. ఫిర్యాదులపై తక్షణ విచారణ జరపడం. పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించడం. నిపుణుల అభిప్రాయాలు, విధాన విశ్లేషణ వ్యవసాయ రంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్యకు ఒకే కారణం ఉండకపోవచ్చు. డిమాండ్ ఒక్కసారిగా పెరగడం, సరఫరా సమయాల్లో జాప్యం, డిజిటల్ విధానాల అమలు, సమాచారం లోపం, స్థానిక నిర వ్హహణ సమస్యలు ఇవన్నీ కలిసి రైతులకు ఇబ్బం దులు కలిగించే అవకాశం ఉంది. విధాన పరంగా డిజిటల్‌తో పాటు ఆఫ్‌లైన్ అవకాశాలు ఉండాలి. గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారుల పాత్ర పెరగాలి. రియల్ టైమ్ స్టాక్ సమాచారం రైతులకు అందుబాటులో ఉండాలి. ప్రతి రైతుకు సమాన అవకాశాలు కల్పించే విధంగా వ్యవస్థ ఉండాలి. రైతుల డిమాండ్లు మరియు సాధ్యమైన పరిష్కారాలు రైతులు కోరుతున్న ప్రధాన అంశాలు సమయానికి సరిపడా యూరియా సరఫరా. బుకింగ్ విధానంలో పూర్తి పారదర్శకత. స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు ప్రత్యేక సౌకర్యాలు. స్టాక్ వివరాల బహిరంగ ప్రకటన. ఫిర్యాదులపై వేగవంతమైన చర్య. అవసరమైతే అదనపు విక్రయ కేంద్రాల ఏర్పాటు. గ్రామ స్థాయిలో హెల్ప్‌డెస్క్‌లు. రైతుల సంఘాలతో సమన్వయం. యూరియా సమస్య కేవలం ఒక ఎరువు అందుబాటు అంశం మాత్రమే కాదు అది రైతు పంట, కుటుంబ ఆదాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉన్న కీలక అంశం. రైతులు చేస్తున్న ఆరోపణలు నిజమా కాదా అనేది సంబంధిత అధికారులు నిష్పాక్షికంగా విచారించాల్సిన విషయం. అదే సమయంలో, రైతులకు సమయానికి సమాచారం, సులభమైన బుకింగ్ విధానం, పారదర్శక పంపిణీ, తగిన సరఫరా అందితే ఇలాంటి సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. రైతుల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం, అధికారులు, సరఫరా సంస్థలు సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

# వాయుపుత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో రక్తదానం




**పార్వతీపురం మన్యం జిల్లా :జులై 01 :**

కురుపాం మండల కేంద్రంలో బుధవారం వాయుపుత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వపించిన రక్తదాన శిబిరానికి 41 మంది యువకులు రక్తదానం చేసినందుకు వాయుపుత్ర సేవా సంఘం నిర్వాహకులు బోటు అనిల్ కుమార్ యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. రక్తదాన శిబిరాన్ని కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు ప్రారంభిం చారు. అనంతరం, ప్రముఖ వ్యాపా రవేత్తలు కొత్తకోట రవీంద్ర కుమార్ , బరాటం గుంప స్వామి దీప ప్రజ్వలన చేశారు.డాక్టర్స్ డే సందర్భంగా వాయుపుత్ర సేవ సంఘ సభ్యులు డాక్టర్ సందీప్ , డాక్టర్ సునీల్ కుమార్ సేవలను గుర్తిస్తూ శాలువాతో సత్కరించి జ్ఞాపి కను అందజేశారు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ కే. సందీప్ డిప్యూటీ సివిల్ సర్జన్‌మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా శరీరంలో కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవ్వడంతో పాటు, శరీరం సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని రక్తదానం చేయడం మంచి అలవాటు అన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ అనిల్ కుమార్ తో పాటు పార్వతిపురం ఏరియా ఆసుపత్రి సిబ్బంది వాయుపుత్ర సేవా సంఘం సభ్యులు,గెంబలి ప్రదీప్, బరాటం కిరణ్,చదువుల రమేష్, పవన్, నారం శెట్టి హేమంత్,బోటు స్వాతి,గుడ్ల సాగర్,డోకి చిట్ రాజు, తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిటీ హాల్ కళ్యాణ మండపం నిర్మాణానికి అంకురార్పణ



**-50 వేల రూపాయల విరాళం అందించిన నాగవంశం పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ అధ్యక్షులు తెలికాపు ఉమామహేశ్వరరావు**

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూలై 1,** నాగవంశం సంఘం విజయవాడ నగరం 57వ డివిజన్ లో నాగ వంశ సంఘం కొరకు మూడు అంతస్తుల కళ్యాణ మండపం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంకల్పించారు. ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు ఎంపి కేశినేని నాని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ జిల్లాల నుండి డైరెక్టర్లు కోశాధికారి,సాలూరు ప్రాంతానికి చెందిన మన్యం జిల్లా నాగవంశం కమిటీ అధ్యక్షులు తెలి కాపు ఉమా మహేశ్వరరావు 50 వేల రూపాయలు విరాళంగా అందించారు. వివిధ ప్రాంతాల నుండి జిల్లా డైరెక్టర్లు, కోశాధికారి, ప్రధాన కార్యదర్శి, విజయవాడ నగర పెద్దలు, నాగ వంశ పెద్దలు అధిక సంఖ్యలో హాజరై లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. విజయవాడ నగరానికి అమ్మవారి దర్శనం నిమిత్తం వేరే పనుల నిమిత్తం వెళ్లే నాగ వంశీ యులకు ఉచిత వసతి కొరకు ఈ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

పలు జిల్లాల నుండి హాజరయ్యారు.

# గ్రామానికి ప్రైవేట్ స్కూల్ బస్సులను రానివ్వం: లింగగిరి గ్రామస్తులు

**చెన్నారావుపేట, 1 జూలై** గ్రామంలోని విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలనే ఉద్దేశంతో, ప్రైవేట్ పాఠశాలల బస్సులను గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కలిసి అడ్డుకున్నారు. ఈ ఆసక్తికర సంఘటన చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలో చోటుచేసుకుంది. బుధ వారం ఉదయం గ్రామంలోకి ప్రవేశించిన వివిధ ప్రైవేట్ పాఠ శాలల బస్సులను గ్రామ సర్పంచ్ మెడబోయిన రజత కుమార్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి నిలిపివేశారు. "మా ఊరిలోకి ప్రైవేట్ స్కూల్ బస్సులు రావడానికి వీల్లేదు" అం టూ వారు స్పష్టం చేశారు. ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకున్న అనంతరం, ప్రజాప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన గురించి వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు వేల రూపాయల ఫీజులు కట్టి ఆర్థికంగా ఇబ్బంది పడొద్దని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అవగాహన కల్పించారు.




# తిమ్మంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్య ఒకరి నుండి 80 మంది విద్యార్థులు

**వరంగల్ జిల్లా: 1 జూలై :** వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, తిమ్మంపేట గ్రామ ప్రాథమిక పాఠశాల ఇప్పుడు చుట్టుపక్కల గ్రామాలకు ఒక ఆదర్శంగా నిలిచింది. నిర్వీర్యమవుతున్న ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు గ్రామ సర్పంచ్, యువత, ఉపాధ్యాయులు చేసిన ఉమ్మడి పోరా టం విజయవంతమై, ఒక విద్యార్థి నుండి నేడు ఏకంగా 80 మం ది విద్యార్థులతో ఆ బడి కళకళలాడుతోంది.ప్రైవేట్ దోపిడీపై చైతన్యం ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తిమ్మంపేట గ్రామ సర్పంచ్ కామ్రేడ్ మోడెం శ్రీలత పాఠశాల దుస్థితిపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ పెద్దలు, స్థానిక జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు క్రమ ప్రజలు గత రెండు నెలలుగా గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ, ప్రభుత్వ బడిలో లభించే నాణ్యమైన విద్య, ఉచిత సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని, ఆర్థిక భారాలను వారికి కళ్లకు కట్టినట్లు చూపించారు.తమ ఊరి బడిలోనే పిల్లలకు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సానుకూల ప్రయత్నంతో తిమ్మంపేటతో పాటు పక్క గ్రామాల నుండి కూడా తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించేందుకు ముందుకు వచ్చారు. దీనితో రికార్డు స్థాయిలో 80 మంది కొత్త విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పొందారు.

విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ, ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరత వేధించకుండా గ్రామస్తులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నారు. గత 15 రోజులుగా పాఠశాలను ఎలాంటి లోటు పాట్లు లేకుండా నడిపించేందుకు నలుగురు ప్రైవేట్ ఉపాధ్యాయులను (విద్యా వాలంటీర్లు), ఒక ఆయాను నియ మించారు. విద్యార్థులకు దూరభారం కాకుండా ఉండేందుకు సొంతంగా ఒక ఆటో రవాణా సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు.ఈ మహత్కార్యానికి గ్రామానికి చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సామాజిక సేవకులతో పాటు విదేశాల్లో స్థిర పడిన తిమ్మంపేట మిత్రులు తమ వంతు ఆర్థిక సాయాన్ని అం దించి అండగా నిలిచారు.వీరి ప్రత్యక్ష, పరోక్ష సహకారంతోనే పాఠశాలలో ప్రాథమిక మౌలిక సదుపాయాలను సమకూర్చుకుంటూ విద్యాబోధనను విజయవంతంగా కొనసాగిస్తు న్నారు.ప్రస్తుతం ప్రైవేట్ టీచర్ల సహాయంతో రెగ్యులర్ డిజిటల్ తరగతులు, హోంవర్క్ పర్యవేక్షణ, ప్రత్యేక స్టడీ అవర్లు నిర్వహిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఈ ప్రభుత్వ బడిని నడుపుతున్నారు.







**- కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి సదుపాయాలు కల్పించాలని డిమాండ్**

తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయులు, శాశ్వత వసతులు లేకపోవడం ఇప్పుడు ప్రధాన సమస్యగా మారింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తక్షణమే ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించాలని,

విద్యార్థుల సంఖ్యకు సరిపడా

వసతులు కల్పించాలని

కోరుతున్నారు.

# బెజ్జూర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు టీకాలు



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ జులై 01:**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది చిన్నారులకు నిర్దేశితటీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యన్ని పరీక్షకించి తల్లి దండ్రులకు టీకాల ప్రాముఖ్యత సమయానికి టీకాలు వేయవలిసిన అవసరం పై అవగాహనకల్పించారు. ప్రభుత్వ టీకాల కార్యక్రమం లో భాగంగా అర్హులైన చిన్నారులకు టీకాలు అందచేశారు.. ఈ కార్యక్రమం లో ఆరోగ్య సిబ్బంది హెచ్ ఈఓ వెంకన్న, ఏ ఎన్ ఎం లు అంగన్వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# దైవం మనుష్య రూపేణా






**- డాక్టర్స్ డే సందర్భంగా సాలూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు చిరు సత్కారం**

**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు జూలై 1 :**భారతదేశానికి చెందిన ప్ర ముఖ వైద్యులు, సంఘుసంస్కర్త పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బీసీ రాయ్ జన్మదినం పురస్కరించుకొని నేషనల్ డాక్టర్స్ డే ను డాక్టర్ల సేవలకు నీరాజనం పలికే రోజుగా జరుపుకోవడం, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు, డాక్టర్లకు సన్మానాలు వంటివి నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. మృత్యువు నుండి కాపాడే డాక్టర్లను కనిపించే దేవుడిగా భావిస్తారు. జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ విజయం వాసి వనిత శ్రీ సాలూరులో ప్రముఖ డాక్టర్ లందరికీ హాస్పిటల్ కి వెళ్లి పుష్ప గుచ్చాలు స్వీట్ బాక్సు అందించి దుస్సాలువాతో సత్కరించడం జరిగింది.

# తిలక్ వర్మ వల్లే ఇండియా ఘోర ఓటమి

**● మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్**

ఐర్లాండ్ చేతిలో టీమిండియా 0-2 తో టీ20 సిరీస్ ఓడిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బెల్ఫాస్ట్‌లో జరిగిన సెండ్ టీ20 మ్యాచ్ లో కేవలం ఒక్క రన్ తేడాతో ఇండియా ఓడిపోగా 155 రన్స్ టార్గెట్ ను ఛేజ్ చేయడంలో టీమ్ ఫెయిల్ అయింది. ఈ మ్యాచ్ లో ఇండియా తరఫున హైయెస్ట్ స్కోరర్‌గా నిలిచి హాఫ్ సెంచరీ చేసిన వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ప్రెజెంట్ తీవ్ర విమర్శలు ఫేస్ చేస్తున్నాడు. మాజీ ఓపెనర్, మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్‌లో తిలక్ వర్మపై ఘాటు వ్యాఖ్యలు చేశాడు. తిలక్ టీమ్ విజయం కంటే తన పర్సనల్ గ్లోరీ కే ఎక్కువ ప్రయారిటీ ఇచ్చాడని శ్రీకాంత్ ఓపెన్ గా విమర్శించాడు. ఈ మ్యాచ్ లో తిలక్ వర్మ 46 బంతుల్లో 55 రన్స్ చేశాడు. టీమ్ లో ఎక్కువ సేపు క్రీజులో ఉన్నప్పటికీ రిక్వైర్డ్ రన్ రేట్ కు తగ్గట్లుగా అతను ఇన్నింగ్స్ ను యాక్సిలరేట్ చేయలేకపోయాడు. తిలక్‌తో పాటు మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు శివం దూబే (16 బంతుల్లో 20 రన్స్), అక్షర్ పటేల్ (18 బంతుల్లో 14 రన్స్) ల స్లో బ్యాటింగ్ ను కూడా శ్రీకాంత్ తీవ్రంగా తప్పుపట్టాడు. మిడిల్ ఫేజ్ లో ఇండియా ఆడిన తీరు అస్సలు బాలేదని, అందరి స్ట్రైక్ రేట్లు చాలా పూర్ గా ఉన్నాయని చెప్పాడు. మిడిల్ ఓవర్లలో కాస్త సెటిల్ అయ్యాక అటాకింగ్ స్టార్ట్ చేయాలని, లేదంటే ఇలాగే మ్యాచ్ లు చేజారిపోతాయని శ్రీకాంత్ పేర్కొన్నాడు. తిలక్ వర్మ చేసిన తప్పులను శ్రీకాంత్ పర్టిక్యులర్ గా పాయింట్ అవుట్ చేశాడు. “తిలక్ వర్మ కేవలం తన కోసమే ఆడుకున్నట్లు కనిపించింది. సింగిల్స్, డబుల్స్ తీస్తూ మ్యాచ్ ను లాస్ట్ ఓవర్ వరకు లాగాలని చూశాడు. మ్యాచ్ ను చివర్లో గెలిపించి జెర్సీని పైకి లేపి సెలెబ్రేట్ చేసుకుంటూ హీరో అయిపోదామని అనుకున్నాడు. ఇలాంటి చిన్న టార్గెట్లను ఒక ఓవర్ ముందే ఛేజ్ చేసి ముగించాలి కానీ లాస్ట్ బాల్ వరకు తెచ్చి ప్రెజర్ పెంచకూడదు” అని శ్రీకాంత్ ఫైర్ అయ్యాడు. తిలక్ ఆటిట్యూడ్ టీమ్‌ను దెబ్బతీసిందని అతను చాలా గట్టిగా చెప్పాడు. తిలక్ వర్మ, అక్షర్, దూబే అవుట్ అయిన తర్వాత బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా కేవలం 10 బంతుల్లోనే 21 రన్స్ తో మెరుపు క్యామియో ఆడి ఇండియాను విక్టరీకి చాలా క్లోజ్ గా తెచ్చాడు. లాస్ట్ రెండు బాల్స్ లో ఇండియా గెలవడానికి 7 రన్స్ కావాల్సిన టైమ్‌లో హర్షిత్ సిక్స్ కొట్టే ట్రై లో అవుట్ అయ్యాడు. దీంతో ఇండియా ఒక్క రన్ దూరంలో నిలిచిపోయి సిరీస్‌ను కోల్పోయింది. మిడిల్ ఆర్డర్ లో ప్లేయర్లు ప్లాన్ మార్చుకోకపోతే ఫ్యూచర్ లో ఇంగ్లాండ్ టూర్ లోనూ ఇండియాకు కష్టాలు తప్పవని ఈ మాజీ క్రికెటర్ స్పష్టం చేశాడు.



# తొలి టీ20 మ్యాచ్ రద్దు



ఐర్లాండ్ పర్యటనలో ఎదురైన ఘోర పరాజయాన్ని మర్చిపోయి శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత జట్టు బుధవారం నుంచి ఇంగ్లాండ్ జట్టుతో ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌లో సరికొత్తగా బరిలోకి దిగనుంది. చెస్టర్-లీ-స్ట్రీట్ వేదికగా జరగనున్న ఈ మొదటి పోరులో విజయం సాధించి ఘనంగా ప్రారంభించాలని టీమిండియా భావిస్తోంది. ఐర్లాండ్ పర్యటనలో పరాజయం తర్వాత జట్టు ప్రదర్శన, ఎంపికపై వరుసగా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై తొలి విజయాన్ని నమోదు చేయాలనే ఒత్తిడి భారీగా ఉంది. ఇంగ్లాండ్ జట్టుపై బలమైన ఆరంభం లభిస్తే జట్టుపై ఒత్తిడి తగ్గడమే కాకుండా ఆటగాళ్లలో కోల్పోయిన ఆత్మవిశ్వాసం కూడా తిరిగి వస్తుంది. కానీ ఈ మ్యాచ్‌కు వాతావరణం రూపంలో ఓ పెద్ద ఆటంకం ఎదురయ్యేలా కనిపిస్తోంది.ఐర్లాండ్ పర్యటన తరహాలోనే ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌కు కూడా వాతావరణం విలన్‌గా మారే అవకాశం ఉంది. చెస్టర్-లీ-స్ట్రీట్‌లో మ్యాట్ జరిగే సమయంలో వర్షం కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. రోజంతా ఆకాశం మేఘావృతమై ఉంటుందని.. గరిష్ఠ ఉష్ణోగ్రత 21 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా మ్యాచ్ జరిగే సమయంలో వర్షం పడటానికి 35 శాతం వరకు ఆస్కారం ఉంది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటల నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత 3 గంటల వరకు అక్కడ విడతల వారీగా వర్షపు జల్లులు కురిసే అవకాశం ఉంది.





## టీమిండియా ప్లేయర్ల ఫిట్‌నెస్ పై
# గవాస్కర్ అనుమానం

ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ 2026 లో ఇండియా జర్నీ ఆస్ట్రేలియా చేతిలో ఓటమితో ముగిసింది. లాస్ట్ గ్రూప్ మ్యాచ్ లో కచ్చితంగా గెలవాల్సిన డూ-ఆర్-డై సిట్యుయేషన్ లో బరిలోకి దిగిన ఇండియా, ఆస్ట్రేలియా ఉమెన్స్ టీమ్ చేతిలో ఓడిపోయి సెమీఫైనల్ రేస్ నుంచి అవుట్ అయింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడుతూ మెరుపు హాఫ్ సెంచరీ చేయగా, ఓపెనర్లు స్మృతి మంధాన, షఫాలీ వర్మ సాలిడ్ స్టార్ట్ ఇచ్చారు. దీంతో ఇండియా 170/4 భారీ స్కోర్ చేసింది. 171 రన్స్ టార్గెట్ ఛేజింగ్‌లో ఆస్ట్రేలియా క్లాసిక్ బ్యాటింగ్ చూపించింది. ఫస్ట్ 10 ఓవర్లలో ఇండియా ఆసీస్ ను 72/3 కి కంట్రోల్ చేసినా, ఆ తర్వాత ఎల్లీస్ పెర్రీ, యాష్లే గార్డ్‌నర్ ల మధ్య వచ్చిన 100 రన్స్ పార్ట్‌నర్‌షిప్ మ్యాచ్ ను ఇండియా నుంచి లాగేసుకుంది. ఇండియా మెన్స్ టీమ్ ఐర్లాండ్ చేతిలో ఓడిన రోజే ఉమెన్స్ టీమ్ కూడా ఓడిపోవడం ఫ్యాన్స్ ను బాగా అప్‌సెట్ చేసింది. ఈ ఓటమిపై ఇండియన్ క్రికెట్ లెజెండ్ సునీల్ గవాస్కర్ చాలా ఘాటుగా స్పందించాడు. ఆస్ట్రేలియా చేతిలో ఇండియా ఓడిపోవడం తనకు పెద్ద సర్ప్రైజ్ ఏమీ అనిపించలేదని చెప్పాడు. నిజానికి సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లోనే ఇండియా టోర్నీ నుంచి వర్చువల్ గా అవుట్ అయిందని గవాస్కర్ విశ్లేషించాడు. “సౌతాఫ్రికాపై ఇండియా కచ్చితంగా గెలవాల్సింది. కానీ ఆ మ్యాచ్ లో

# ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లిన హైదరాబాద్!

**వరంగల్‌ను చిత్తుగా ఓడించిన హైదరాబాద్**



టీజీ 20 లీగ్‌లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. లీగ్‌లో ఏ జట్టుకూ సాధ్యం కాని రీతిలో వరుసగా ఐదో విజయం నమోదు చేసింది. తాజాగా వరంగల్ వారియర్స్‌పై ఆల్‌రౌండ్ ప్రదర్శతో అదరగొడుతూ 6 వికెట్ల తేడాతో నెగ్గింది. 174 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ నాలుగు వికెట్లు కోల్పోయి 15.3 ఓవర్లలోనే అందుకుంది. కెప్టెన్ అభిరథ్ రెడ్డి (101 పరుగులు, 43 బంతుల్లో) సెంచరీతో అదరగొట్టాడు. గణేశ్ (50 పరుగులు) రాణించాడు. వరంగల్ బౌలర్లలో సల్మాన్, క్రాంతి, కులకర్ణి తలో 1 వికెట్ దక్కించుకున్నారు. టార్గెట్ పెద్దదేమీ కాకపోయినా, హైదరాబాద్‌కు మూడో ఓవర్లో షాక్ తగిలింది. సాయి వికాస్ (10), అజయ్ గౌడ్ (0) రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాతి ఓవర్లోనే అన్విత్ (4) కూడా పెవిలియన్‌కు చేరాడు. దీంతో హైదరాబాద్ 42కే 3 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో హైదరాబాద్‌ను కెప్టెన్ అభిరథ్ రెడ్డి, గణేశ్ ఆదుకున్నారు. తొలుత క్రీజులో సెట్ అయ్యేందుకు ప్రయత్నించారు. ఆ తర్వాత నెమ్మదిగా గేరు మార్చారు. చెత్త బంతులకు బౌండరీలకు పంపిస్తూ మంచి భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ క్రమంలోనే తొలుత గణేశ్ హాఫ్ సెంచరీ చేశాడు. 30 బంతుల్లోనే గణేశ్ ఈ మార్క్ అందుకున్నాడు. అయితే ఆ తర్వాత బంతికే 11.3 వద్ద గణేశ్ పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇద్దరు నాలుగో వికెట్‌కు 49 బంతుల్లో 77 పరుగులు పార్ట్‌నర్షిప్ చేశారు. ఇది హైదరాబాద్ విజయానికి కీలకంగా మారింది. ఆ తర్వాత వచ్చిన ప్రణవ్ వర్మతో అభిరథ్ రెడ్డి స్కోర్‌ను ముందుకు నడిపించాడు. అతడు 29 బంతుల్లో అర్ధ శతరం నమోదు చేశాడు. ఆ తర్వాత వేగం పెంచేశాడు. దీంకో లక్ష్యం కరిగిపోయింది. ఐదో వికెట్‌కు ప్రణవ్‌తో కలిపి అభిరథ్ 24 బంతుల్లోనే 59 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ క్రమంలోనే ఈ టోర్నీలో తొలి శతకం కూడా అందుకున్నాడు. 16వ ఓవర్లో ఫోర్, సిక్స్‌తో సెంచరీ పూర్తవ్వడమే కాకుండా, మ్యాచ్‌ను కూడా ముగించాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన వరంగల్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. కెప్టెన్ అమన్ రావు పేరాల (45 పరుగులు), రిషికేత్ (38 పరుగులు) ఆకట్టుకున్నారు. చివర్లో కులకర్ణి 7 బంతుల్లో 24 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. హైదరాబాద్ బౌలర్లలో అజయ్ గౌడ్ మూడు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. దేవ్ మెహతా, అఖిల్, అశ్విన్, ప్రణవ్ వర్మ, అభిరత్ రెడ్డి తలో 1 వికెట్ పడగొట్టారు. తాజా విజయంతో హైదరాబాద్ టీజీ20 ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగానూ ఘనత సాధించింది! అయితే అధికారికంగా కన్ఫర్మ్ కావాల్సి ఉంది. గ్రూప్ దశలో హైదరాబాద్ మరో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ ఛాంపియన్స్ తమ తదుపరి మ్యాచ్ కరీంనగర్ డైమండ్స్‌తో జులై 04న, అనురాగ్ నల్గొండ నైట్స్‌తో జులై 06న ఆడనుంది.



## మైండ్ గేమ్ మొదలుపెట్టిన
# ఇంగ్లాండ్

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు సర్వం సిద్ధమైంది. బుధవారం చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా తొలి టీ20 జరగనుంది. ఈ క్రమంలో ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్.. మ్యాచ్‌కు ఒకరోజు ముందే తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రకటించి షాక్ ఇచ్చాడు. ఐర్లాండ్ చేతిలో ఊహించని సిరీస్ ఓటమిని చవిచూసిన టీమిండియా.. బలమైన ఇంగ్లాండ్‌ను వారి సొంతగడ్డపై ఎలా ఎదుర్కొంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇంగ్లాండ్ ఇటీవల న్యూజిలాండ్ చేతిలో టెస్ట్ సిరీస్‌లో ఓడిపోయింది.భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ బుధవారం ప్రారంభం కానుంది. చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఇందుకోసం ఇప్పటికే భారత జట్టు.. ఇంగ్లాండ్‌కు చేరుకుని ప్రాక్టీస్ కూడా ప్రారంభించింది. ఇక ఇటీవలే న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో ఓడిపోయిన ఇంగ్లాండ్.. స్వల్ప వ్యవధిలో భారత్‌తో సిరీస్‌కు సిద్ధమైంది. అయితే టెస్ట్ మ్యాచ్‌కు ఒకరోజు ముందు తుది జట్టు ప్రకటించే అలవాటు ఉన్న ఇంగ్లాండ్.. టీ20 మ్యాచ్‌కు ముందు సైతం అదే సంప్రదాయాన్ని కొనసాగించింది. టీమిండియాతో జరిగే తొలి టీ20 మ్యాచ్ కోసం ఒకరోజు ముందే ప్లేయింగ్ లెవెన్‌ను ప్రకటించింది. హ్యారీ బ్రూక్ సారథ్యంలో ఇంగ్లీష్ జట్టు ఈ సిరీస్‌లో తలపడుతోంది. జోఫ్రా ఆర్చర్ ఈ మ్యాచుకు దూరమయ్యాడు. కాగా భారత్ ఇటీవల ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లో చిత్తుగా ఓడిపోయింది. రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయి.. చరిత్రలో తొలిసారి ఐర్లాండ్ చేతిలో సిరీస్ కోల్పోయింది. దీంతో ఇంగ్లాండ్‌తో ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# స్వీడన్‌పై ఫ్రాన్స్ ఘన విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026లో ఫ్రాన్స్ జట్టు సరికొత్త రికార్డులతో దూసుకుపోతోంది. న్యూయార్క్ వేదికగా జరిగిన ‘రౌండ్ ఆఫ్ 32’ నాకౌట్ మ్యాచ్‌లో స్వీడన్‌పై ఫ్రాన్స్ 3-0 తేడాతో ఘనవిజయం సాధించి రౌండ్ ఆఫ్ 16 కి అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో ఫ్రాన్స్ కెప్టెన్ కలియన్ ఎంబాపె రెండు అద్భుతమైన గోల్స్‌తో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, తన పేరిట పలు రికార్డులను లిఖించుకున్నాడు. ఎంబాపె పోర్చుగల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డోకు వీరాభిమాని. ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి కొన్ని క్షణాల ముందు మైఖేల్ ఒలిసే, ఉస్మానే డెంబెలే అందించిన పాస్‌ను అందుకుని ఎంబాపె ఫ్రాన్స్ ఖాతాలో మొదటి గోల్ వేశాడు. సెకండ్ హాఫ్ ప్రారంభమైన వెంటనే ఫ్రాన్స్ మరింత దూకుడు పెంచింది. మైఖేల్ ఒలిసే అందించిన పాస్‌తో పారిస్ సెయింట్-జర్మన్ వింగర్ బ్రాడ్లీ బార్కోలా జట్టుకు రెండో గోల్ అందించాడు. మ్యాచ్ మధ్యలో ఒలిసే అందించిన మరో అద్భుతమైన పాస్‌ను ఎంబాపె గోల్‌గా మలిచి ఫ్రాన్స్ విజయాన్ని 3-0 తో ఖాయం చేశాడు. ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లలో అత్యధిక గోల్స్ చేసిన తన పాత రికార్డును ఎంబాపె మరింత ముందుకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం నాకౌట్ స్టేజ్‌లలో అతని మొత్తం గోల్స్ సంఖ్య 9కి చేరింది. ఈ రెండు గోల్స్‌తో వరల్డ్ కప్ చరిత్రలో ఎంబాపె చేసిన మొత్తం గోల్స్ సంఖ్య 18కి చేరింది. లియోనెల్ మెస్సి ఆల్‌టైమ్ రికార్డు (19 గోల్స్)కు అతను కేవలం ఒకే ఒక్క గోల్ దూరంలో ఉన్నాడు. ఈ టోర్నమెంట్‌లో 6 గోల్స్, రెండు అసిస్ట్‌లతో ఎంబాపె ప్రస్తుతం గోల్డెన్ బూట్ రేసులో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.మొదటి గోల్ చేసిన తర్వాత ఎంబాపె నేరుగా వెళ్లి తన మేనేజర్/కోచ్ ను ఆలింగనం చేసుకున్నాడు. ఇటీవలే తన తల్లి అంత్యక్రియలకు హాజరై తిరిగి వచ్చిన కోచ్‌కు ఈ గోల్ ద్వారా జట్టు మొత్తం తమ మద్దతును, ఐక్యతను చాటిచెప్పింది. ఫ్రాన్స్ జట్టు ఈ ప్రపంచకప్‌లో ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ విజయం సాధించి, 13 గోల్స్ చేసి కేవలం 2 గోల్స్ మాత్రమే సమర్పించుకుని అజేయంగా నిలిచింది. రౌండ్ ఆఫ్ 16 లో ఫ్రాన్స్ జట్టు పరాగ్వే తో తలపడనుంది. జర్మనీని పెనాల్టీ షూటౌట్‌లో ఓడించి పరాగ్వే రౌండ్ ఆఫ్ 16 కి దూసుకొచ్చింది. అంతకుముందు జరిగిన మరొక రౌండాఫ్ 32 మ్యాచ్‌లో ఐవరీ కోస్ట్‌పై నార్వే విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో నార్వే 2-1తో ఐవరీ కోస్ట్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించింది.

# ఈక్వెడార్ ను 2-0తో చిత్తు చేసిన మెక్సికో



ఫిఫా వరల్డ్ కప్ 2026 రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ మ్యాచ్ లో కో-హోస్ట్ మెక్సికో సంచలన విజయం సాధించింది. మంగళవారం తమ ఐకానిక్ అజ్టెకా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో ఈక్వెడార్ ను 2-0 తేడాతో ఊచకోత కోసింది. ఈ బిగ్ విక్టరీతో మెక్సికో ఏకంగా 40 ఏళ్ల నాకౌట్ శాపాన్ని బద్దలు కొట్టింది. లాస్ట్ టైమ్ మెక్సికో 1986 లో తాము వరల్డ్ కప్ ఆర్గనైజ్ చేసినప్పుడు మాత్రమే నాకౌట్ మ్యాచ్ లో గెలిచింది, ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే ఆ మ్యాజిక్ రిపీట్ అయింది. తుఫాను వాతావరణం వల్ల మ్యాచ్ ఒక గంట లేట్ గా స్టార్ట్ అయినప్పటికీ హోమ్ టీమ్ ప్లేయర్లు గ్రౌండ్ లోకి రాగానే అటాకింగ్ గేమ్ తో ఈక్వెడార్ ను వణికించారు. మ్యాచ్ స్టార్టింగ్ నుంచే మెక్సికో ఫుల్ డామినేషన్ చూపించింది. 17 ఏళ్ల వండర్ కిడ్ గిల్బెర్టో మోరా ఈ మ్యాచ్ ప్లేయింగ్ ఎలెవన్ లో ఛాన్స్ దక్కించుకుని, 1958 లో పీలే తర్వాత వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్ లో ఆడిన సెకండ్ యంగెస్ట్ ప్లేయర్‌గా హిస్టరీ క్రియేట్ చేశాడు. మ్యాచ్ 22వ నిమిషంలో రోబెర్టో అల్వారాడో ఇచ్చిన పాస్ ను అందుకున్న జూలియన్ క్వినోన్స్ లెఫ్ట్ వింగ్ నుంచి దూసుకెళ్లి ఈక్వెడార్ కీపర్ హెర్నాన్ గాలిండెజ్ ను దాటించి ఒక మైండ్ బ్లోయింగ్ గోల్ కొట్టాడు. దీంతో స్టేడియం అంతా ఫ్యాన్స్ అరుపులతో హోరెత్తిపోయింది. ఆ తర్వాత 30వ నిమిషంలో జూలియన్ ఇచ్చిన అద్భుతమైన అసిస్ట్ తో ఫుల్హామ్ స్ట్రైకర్ రావుల్ జిమెనెజ్ బాల్ ను టాప్ కార్నర్ లోకి రాకెట్ లా పంపి మెక్సికోకు 2-0 లీడ్ ఇచ్చాడు. సెకండ్ హాఫ్ లో ఈక్వెడార్ కోచ్ సెబాస్టియన్ బెక్కాసెక్ చాలా చేంజెస్ చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. మెక్సికో డిఫెండర్ సీజర్ మోంటెస్. ఈక్వెడార్ అటాక్ ను పక్కాగా బ్లాక్ చేశాడు. ఈక్వెడార్ ప్లేయర్ జాన్ యెబోవా కొట్టిన కొన్ని షాట్లను మెక్సికో కీపర్ రావుల్ రాంజెల్ సూపర్ సేవ్స్ తో అడ్డుకున్నాడు. ఈ టోర్నీలో ఫ్రాన్స్, అర్జెంటీనాలతో పాటు గ్రూప్ స్టేజ్ లో ఆడిన మూడు మ్యాచులూ గెలిచిన ఏకైక థర్డ్ టీమ్ మెక్సికో కావడం విశేషం, పైగా ఇప్పటివరకు ఒక్క గోల్ కూడా సమర్పించుకోకుండా క్లీన్ షీట్ మెయింటైన్ చేస్తోంది. మ్యాచ్ లాస్ట్ మినిట్స్ లో ఈక్వెడార్ ప్లేయర్ పీరో హింకాపీ అంపైర్ తో గొడవపడి రెడ్ కార్డ్ తెచ్చుకోవడంతో వారి కథ కంప్లీట్‌గా ముగిసింది. అజ్టెకా స్టేడియంలో ఆడిన లాస్ట్ 10 వరల్ కప్ మ్యాచుల్లో మెక్సికోకు ఇప్పటివరకు ఓటమనేదే లేదు. 1970, 1986 వరల్డ్ కప్ ఫైనల్స్ కు హోస్ట్ గా ఉన్న ఈ గ్రౌండ్ సెంటిమెంట్ ఆదివారం జరగబోయే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ లోనూ తమను గెలిపిస్తుందని మెక్సికో ఫ్యాన్స్ ఫుల్ కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. నెక్స్ట్ రౌండ్ లో ఇంగ్లాండ్ లేదా డీఆర్ కాంగో టీమ్ తో మెక్సికో తలపడనుంది. క్వార్టర్ ఫైనల్స్ నుంచి జరగబోయే వరల్డ్ కప్ మ్యాచ్ లన్నీ కంప్లీట్‌గా యునైటెడ్ స్టేట్స్ (అమెరికా) లోనే జరగబోతున్నాయని, కాబట్టి హోమ్ గ్రౌండ్ లో ఆడే లాస్ట్ మ్యాచ్ లో ఈక్వెడార్ ను దెబ్బకొట్టడం చాలా హ్యాపీగా ఉందని మెక్సికో ఫ్యాన్స్ అంటున్నారు.

గురువారం, జూలై 02, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# షూటింగ్ చేస్తూ ఎంబీబీఎస్ పరీక్షలు రాశా: శ్రీలీల

నటి శ్రీలీల తన సినీ కెరీర్‌తో పాటు వైద్య విద్యను ఎలా కొనసాగించిందో వెల్లడించింది. 'డాక్టర్స్ డే' సందర్భంగా మాట్లాడుతూ 'వైరల్ వయ్యారి' పాట చిత్రీకరణ జరుగుతున్న సమయంలో కూడా ఎంబీబీఎస్ పరీక్షలకు ప్రాధాన్యం ఇచ్చానని తెలిపింది."డాక్టర్ కావడం నా చిన్ననాటి కల. అదే నా అతిపెద్ద అభిరుచి. 'వైరల్ వయ్యారి' షూటింగ్ జరుగుతున్న సమయంలో కూడా నా ఎంబీబీఎస్ పరీక్షలకే మొదటి ప్రాధాన్యం ఇచ్చాను. షూటింగ్ పూర్తయ్యాక వెంటనే ప్రాక్టికల్స్‌కు వెళ్లేదాన్ని. మధ్యలో విరామం దొరికితే మళ్లీ సెట్స్‌కు వచ్చి షూటింగ్‌లో పాల్గొనేదాన్ని. ఇది అంత సులభం కాదు. కానీ వైద్య విద్య నాకు ఎంతో విలువైనది" అని శ్రీలీల చెప్పింది.'వైరల్ వయ్యారి' పాట 'జూనియర్' సినిమాలోనిది. ఈ చిత్రంలో కిరీటి రెడ్డి హీరోగా నటించగా, దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సాయి కొర్రపాటి నిర్మించారు. ప్రస్తుతం శ్రీలీల పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉంది. తెలుగు చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్', తమిళ చిత్రం 'పరాశక్తి', అలాగే అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ హిందీ రొమాంటిక్ మ్యూజికల్ చిత్రంలో నటిస్తోంది.



# ఢిల్లీ హైకోర్టులో ఇళయరాజాకు ఎదురుదెబ్బ




ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఇళయరాజాకు 134 సినిమాల పాటల యాజమాన్య హక్కులకు సంబంధించిన కాపీరైట్ వివాదంలో ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గతంలో జారీ చేసిన మధ్యంతర నిషేధాజ్ఞను ఎత్తివేయాలని ఆయన దాఖలు చేసిన అభ్యర్థనను కోర్టు పూర్తిగా తిరస్కరించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులు యథాతథంగా కొనసాగనున్నట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ వివాదంలో ప్రముఖ సంగీత సంస్థ 'సారేగామా' రంగంలోకి దిగి, ఆ 134 చిత్రాల్లోని పాటలపై పూర్తి కాపీరైట్ హక్కులు తమకే ఉన్నాయని, తాము చట్టబద్ధంగానే వాటిని పొందామని కోర్టుకు తెలిపింది. మరోవైపు, సదరు సినిమాలకు తానే ప్రాణం పోశానని, తాను స్వరపరిచిన పాటలపై మరెవరికో హక్కులు ఉండటం ఏంటని, వాటిపై తనకు కూడా పూర్తి అధికారాలు ఉంటాయని ఇళయరాజా గట్టిగా వాదిస్తున్నారు. ఈ కాపీరైట్ అంశంపై ఇరు పక్షాల మధ్య గత కొంతకాలంగా న్యాయపోరాటం నడుస్తోంది.మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలన్న ఇళయరాజా అప్పీల్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ఆదేశాలను ఎత్తివేయాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. ఈ కాపీరైట్ వివాదంపై పూర్తిస్థాయి విచారణ జరిగి, తుది తీర్పు వెలువడే వరకూ ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులే కొనసాగుతాయని వెల్లడించింది. భారతీయ సంగీత పరిశ్రమలో ఒకేసారి ఇన్ని సినిమాల పాటల హక్కులపై వివాదం రేగడం ఇదే మొదటిసారి కావడంతో, ఈ కేసు తుది తీర్పు భవిష్యత్తులో కాపీరైట్ చట్టాల విషయంలో అత్యంత కీలక ప్రభావం చూపే అవకాశం ఉందని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# 'హైలెస్సా'లో శివాజీ పాత్ర రివీల్.. విలన్‌గా 'లైలం బాబు' లుక్ విడుదల

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'హైలెస్సా' సినిమా నుంచి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. నటుడు శివాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. సినిమాలో ఆయన పాత్ర పేరును కూడా వెల్లడించింది.ఈ చిత్రంలో శివాజీ 'లైలం బాబు' అనే శక్తిమంతమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. 'ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అత్యంత పవర్‌ఫుల్ పాత్రలో త్వరలో పెద్ద తెరపై కనిపిస్తారు' అంటూ చిత్ర నిర్మాణ సంస్థ వజ్ర వారాహి సినిమాస్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఏ నోబడీ' చిత్రంలో తన నటనతో ఆకట్టుకున్న శివాజీ, ఈ సినిమాలోనూ మరోసారి ప్రతినాయకుడిగా కనిపించనున్నారు.దర్శకుడు ప్రసన్న కుమార్ కోటకు ఇది తొలి చిత్రం. గతేడాది సెప్టెంబర్‌లో సంప్రదాయ పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభమైంది. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది సుడిగాలి సుధీర్‌కు హీరోగా ఐదో సినిమా. ఇప్పటికే హీరోయిన్ నక్షా శరణ్ పోషిస్తున్న 'జెస్సీ' పాత్రను కూడా చిత్రబృందం పరిచయం చేసింది. నటాషా సింగ్, నక్షా శరణ్ కథానాయికలుగా నటిస్తుండగా, కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బేవర దుహిత శరణ్య కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.వ్యవసాయ కుటుంబాల్లో తరచూ వినిపించే స్థానిక పలుకుబడి నుంచే 'హైలెస్సా' అనే టైటిల్‌ను తీసుకున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలు, త్యాగం, సంఘర్షణ వంటి అంశాలను ప్రతిబింబిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచింది.ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్, రచయితగా చింతా శ్రీనివాస్ పని చేస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.



# అఖిల్ 'లెనిన్'.. కలిసొస్తుందా?



అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన లెనిన్ సినిమా ట్రైలర్ విడుదలైన తర్వాత సోషల్ మీడియాలో భారీ చర్చ మొదలైంది. చాలా కాలంగా సరైన విజయాన్ని ఎదురుచూస్తున్న అఖిల్ కు సినిమా కీలకంగా మారడంతో ట్రైలర్ పై అందరి దృష్టి పడింది. అయితే ట్రైలర్ కు వస్తున్న రెస్పాన్స్ లో ఆసక్తికరమైన అంశం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అదే.. సినిమా కథను ట్రైలర్ లోనే ఎక్కువగా చూపించారా? అనే చర్చ. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా రాయలసీమ పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో సాగే యాక్షన్ డ్రామాగా కనిపిస్తోంది. ట్రైలర్ లో అఖిల్ ను గతంలో కనిపించని రా అండ్ రస్టిక్ లుక్ లో చూపించారు. స్థానిక యాస, మాస్ యాక్షన్, ఎమోషనల్ సీన్స్, తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్ కు బలం చేకూర్చాయి. దీంతో సినిమా కమర్షియల్ గా మంచి స్థాయిలో ఉండొచ్చనే అభిప్రాయం ప్రేక్షకుల్లో ఏర్పడింది

అయితే ట్రైలర్ ను మరో యాంగిల్ లో చూసేవాళ్లు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కథలో కీలక జర్నీ దాదాపు మొత్తం ట్రైలర్ లోనే చూపించారని వారు అంటున్నారు. హీరో సాధారణ వ్యక్తిగా కనిపించడం, అతని జీవితంలో విషాదం, ఆ తర్వాత రివెంజ్ కోసం చేసే పోరాటం, చివరికి మెయిన్ విలన్ తో తలపడే స్థాయి వరకు కథ ఎలా సాగుతుందో ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోందని అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా ట్రైలర్ అంటే ఆసక్తి పెంచాలి కానీ కథ మొత్తాన్ని చెప్పకూడదని చాలామంది భావిస్తారు. ముఖ్యంగా థ్రిల్లింగ్ మూమెంట్స్, ట్విస్టులను దాచిపెడితేనే ప్రేక్షకుడు థియేటర్ కు వెళ్లినప్పుడు కొత్త అనుభూతి పొందుతాడని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో లెనిన్ ట్రైలర్ మాత్రం ఆ సస్పెన్స్‌కు పెద్దగా అవకాశం ఇవ్వలేదనే కామెంట్లు వినిపిస్తున్నాయి. మరోవైపు దీనిని మేకర్స్ ప్లాన్ దా తీసుకుని ఉండొచ్చనే అభిప్రాయమూ ఉంది.ఇటీవల ఆడియన్స్ స్టార్ హీరోలు చూసి థియేటర్లకు రావడం లేదు. కథలో బలం ఉందనే నమ్మకం కలిగితేనే వెళ్లాలని నిర్ణయించుకుంటున్నారు. అందుకే కథలోని ఎమోషన్ ను ముందుగానే చూపించి ప్రేక్షకుల్లో విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ట్రైలర్‌ను కట్ చేసి ఉండొచ్చని కొందరు చెబుతున్నారు. అయితే ఇలాంటి ప్రయత్నం సక్సెస్ కావాలంటే సినిమా ఎగ్జిక్యూషన్ చాలా బలంగా ఉండాలి. ట్రైలర్ లో కనిపించిన సీన్స్ కంటే థియేటర్ లో మరింత ఎఫెక్టివ్ ట్రీట్మెంట్, ఎమోషన్స్, యాక్షన్ ఎలివేషన్స్ ఉంటేనే ప్లాన్ వర్కౌట్ అవుతుంది. లేదంటే ప్రేక్షకుడు ముందే కథ అర్థమైపోయిందనే భావనతో కొంత నిరాశ చెందే అవకాశమూ ఉంటుంది. ఏదేమైనా ఇప్పుడు లెనిన్ ట్రైలర్ సినిమా గురించి అందరూ మాట్లాడుకునేలా చేసింది.

# యశ్ 'టాక్సిక్' నుంచి పవర్‌ఫుల్ గ్లింప్స్.. ఇది పెద్దలకు మాత్రమే!




రాకింగ్ స్టార్ యశ్ హీరోగా, గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. ఈ సినిమా నుంచి తాజాగా ఓ ఆసక్తికరమైన గ్లింప్స్ వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ విడుదల చేసింది. 'లేడీస్ & లేడీస్' పేరుతో రిలీజ్ చేసిన ఈ వీడియో, సినిమాలోని మహిళా పాత్రలను ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.ఈ వీడియో సినిమాలోని డార్క్, స్టైలిష్ ప్రపంచాన్ని ఆవిష్కరించింది. పవర్, మిస్టరీ, యాటిట్యూడ్‌తో నిండిన ఈ గ్లింప్స్‌లో హీరోయిన్ల లుక్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా, "పిల్లలు దూరంగా ఉండండి.. తల్లిదండ్రులు మీ పిల్లలను దూరంగా ఉంచండి.. తాతయ్యలు, మీ మనవళ్లను దూరంగా ఉంచండి.. ముత్తాతలు, మీ సొంత రిస్క్‌తో చూడండి" అంటూ వీడియో మొదట్లోనే ఇచ్చిన హెచ్చరిక, సినిమా ఎంత బోల్డ్‌గా, వైల్డ్‌గా ఉండబోతుందో స్పష్టం చేసింది. ఈ వీడియోలో కనిపించిన నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి తమ ప్రజెన్స్‌తో ప్రతి ఫ్రేమ్‌ను డామినేట్ చేశారు. నయనతార ఎంతో తీవ్రమైన, దృఢమైన పాత్రలో కనిపిస్తుండగా, కియారా అద్వానీ ఆకర్షణీయమైన, విషాదభరితమైన ఎనర్జీతో ఆకట్టుకుంది. అలాగే, తారా సుతారియా ఉల్లాసంగా, రుక్మిణి వసంత్ తీవ్రమైన లుక్‌లో, హ్యూమా ఖురేషి ఆకర్షణీయమైన స్టీలీ గ్లింప్స్‌తో తమ పాత్రల తీరును తెలియజేశారు. దీనికి తోడు ఓ మహిళ చెప్పే వాయిస్ ఓవర్ వీడియోకి మరింత మిస్టరీని జోడించింది.కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు. అనంతరం హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రం ఆగస్ట్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com